RNI NO:TELTEL/ 2023/89546



# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక


## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326


రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 443 | పేజీలు : 8 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | గురువారం 12 జూన్ 2025 | వెల : 4/-



## శాఖల కేటాయింపుపై

# ఉత్కంఠ

- తెలంగాణ కొత్త మంత్రుల శాఖలు ఇవే?
- వివేక్ వెంకటస్వామికి న్యాయ, కార్మిక, క్రీడా శాఖ..
- అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు ఎస్సీ, ఎస్టీ సంక్షేమం
- వాకిటి శ్రీహరికి పశుసంవర్ధక శాఖ, వాణిజ్య పన్నులు కేటాయించినట్లు సమాచారం.
- శాఖల కేటాయింపు అంశంపై చర్చించేందుకు సోమవారం ఢిల్లీ వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్:**

తెలంగాణ కొత్త మంత్రులకు శాఖల కేటాయింపుపై ఉత్కంఠ కొనసాగుతోంది. కొత్త మంత్రులకు శాఖలు ఖరారైనట్లు తెలుస్తోంది. వివేక్ వెంకటస్వామికి న్యాయ, కార్మిక, క్రీడా శాఖ.. అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు ఎస్సీ, ఎస్టీ సంక్షేమం.. వాకిటి శ్రీహరికి పశుసంవర్ధక శాఖ, వాణిజ్య పన్నులు కేటాయించినట్లు సమాచారం. కాసేపట్లో ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు జారీ చేయనుంది. కాసేపటి క్రితం సీఎం రేవంత్‌రెడ్డితో సీఎస్ రామకృష్ణారావు భేటీ అయ్యారు. కొత్త మంత్రులకు శాఖల కేటాయింపుపై చర్చించారు. కాగా, ఎవరికి ఏ శాఖ కేటాయిస్తారనే దానిపై పార్టీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. రాష్ట్రంలో కొత్త మంత్రులకు శాఖల కేటాయింపు, ప్రస్తుత మంత్రుల శాఖల మార్పుపై కాంగ్రెస్ అధిష్టానం కసరత్తు ముగిసింది. పార్టీలో సీనియార్టీ, అనుభవాన్ని దృష్టిలో పెట్టుకొని ఎవరికి, ఏ శాఖ కట్టబెట్టాలన్న దానిపై ఓ నిర్ణయానికి వచ్చింది. శాఖల కేటాయింపుపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఢిల్లీలో పార్టీ అధిష్టానం పెద్దలతో వరుసగా భేటీ అయ్యారు. శాఖల కేటాయింపు అంశంపై చర్చించేందుకు సోమవారం ఢిల్లీ వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మంగళవారం ఏఐసీసీ ప్రధాన కార్యాలయం ఇందిరాభవన్‌లో పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ, పార్టీ సంస్థాగత వ్యవహారాల కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో భేటీ అయ్యారు. సుమారు గంటన్నర పాటు శాఖల కేటాయింపుపై చర్చించారు. భేటీలో సీనియర్ మంత్రుల వద్ద, సీఎం వద్ద ఉన్న శాఖలతో పాటు ప్రాధాన్యత గల శాఖలపై కీలక చర్చలు జరిగాయి. హోంశాఖ సహా మునిసిపల్, విద్య, న్యాయ, మైనింగ్ వంటి కీలక శాఖలు ఇప్పటికీ ముఖ్యమంత్రి వద్దే ఉన్న నేపథ్యంలో వాటిని ఇతర సీనియర్ మంత్రులకు కేటాయించాలని పార్టీ పెద్దలు సూచించినట్లు తెలుస్తోంది. కొత్తగా మంత్రివర్గంలో చేరిన ముగ్గురు మంత్రులు కొత్తవారే అయినందున వారికి ఇతర మంత్రుల వద్ద ఉన్న శాఖలను కేటాయించి, సీనియర్ మంత్రులకు న్యాయ, హోంశాఖ, విద్యా శాఖలను ఇవ్వాలనే ప్రతిపాదన వచ్చినట్లు చెబుతున్నారు. ఇదే సమయంలో కొందరు మంత్రుల పనితీరు పరిగణనలోకి తీసుకుని శాఖల మార్పు చేయాలని నిర్ణయించినట్లు పార్టీ వర్గాల సమాచారం

## 'కిషన్‌రెడ్డి, కేసీఆర్

# ఇద్దరూ ఒక్కటే'



- నేను అధికారంలో ఉన్నంత వరకూ కాంగ్రెస్ పార్టీలోకి కేసీఆర్ కుటుంబానికి నో ఎంట్రీ.
- కేసీఆర్ కుటుంబంపై రేవంత్ కీలక వ్యాఖ్యలు
- తన దగ్గర ఉన్న శాఖలను కొత్త మంత్రులకు ఇస్తా
- కేసీఆర్ హయాంలో కొన్ని నెలల వరకు మంత్రి పదవులు ఇవ్వలేదు
- ఇచ్చినప్పటికీ శాఖలను కేటాయించలేదు
- రాష్ట్రానికి అడ్డుపడుతుంది కిషన్ రెడ్డే
- తెలంగాణ రాష్ట్రానికి ఒక ప్రాజెక్టు కూడా తీసుకురాలేదు

**న్యూఢిల్లీ**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటన ముగిసింది. కొత్త మంత్రులపై శాఖల కేటాయింపుపై సీఎం స్పష్టత ఇచ్చారు. తన దగ్గర ఉన్న శాఖలను కొత్త మంత్రులకు ఇస్తానని చెప్పారు. బుధవారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో సీఎం మాట్లాడుతూ.. కేసీఆర్ హయాంలో కొన్ని నెలల వరకు మంత్రి పదవులు ఇవ్వలేదని, ఇచ్చినప్పటికీ శాఖలను కేటాయించలేదన్నారు. తాను మాత్రం రెండు మూడు రోజులకే శాఖలను కేటాయించినట్లు చెప్పారు. 'నేను ఢిల్లీకి వచ్చింది.. తెలంగాణ, కర్ణాటకలో విజయవంతమైన కుల గణన వివరాలు పంచుకోవడానికి మాత్రమే. నేను హైదరాబాద్ వెళ్లగానే కొత్త మంత్రులకు శాఖలు కేటాయిస్తాను. నా దగ్గర ఉన్న శాఖలనే మంత్రులకు కేటాయిస్తాను' అని చెప్పుకొచ్చారు. - మిగతా3లో



## ఇలాంటి ప్రధానిని

# చూడలేదు

- మోదీ సర్కార్‌పై ఖర్గే ఆరోపణలు
- కాంగ్రెస్‌ను విడగొట్టేందుకు విశ్వ ప్రయత్నాలు చేసింది
- 11 ఏళ్ల మోదీ పాలనలో 33 తప్పులు చేశారు
- దేశ యువతను తప్పుదోవ పట్టించి మోసం చేశారు
- యువత, పేదలను మోసం చేసి ఓట్లను అర్జించే ప్రధానిని ఎన్నడూ చూడలేదు.

## రక్షణశాఖ సహకారంతో

# ఎస్ఎల్‌బీసీ సొరంగం పనులు



- ఎడమ కాలువ సొరంగం పనుల పునరుద్ధరణకు సిద్ధమవుతున్నాం
- డెన్మార్క్ నుంచి అత్యాధునిక ఎలక్ట్రో మాగ్నటిక్ సర్వే పరికరాలు తీసుకొస్తున్నాం
- మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి

**హైదరాబాద్**

శ్రీశైలం ఎడమ కాలువ సొరంగం పనుల పునరుద్ధరణకు సిద్ధమవుతున్నామని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. మిగిలిన 9కి.మీ సొరంగం పనులు వచ్చే రెండేళ్లలో పూర్తి చేయడానికి చర్యలు చేపడుతున్నామన్నారు. ఇవాళ రక్షణ మంత్రిత్వశాఖతో - మిగతా3లో



## పాకిస్థాన్‌ను లాడెన్ సేఫ్ అని

# ఎందుకు అనుకున్నాడు

- భారత విదేశాంగ మంత్రి ఎస్‌జైశంకర్ ప్రశ్నించారు.
- ప్రపంచం ఓ విషయాన్ని అర్థం చేసుకోవాలని నేను కోరుకుంటున్నాను
- అది కేవలం భారత్-పాక్ సమస్యే కాదు
- ఉగ్రవాదం గురించే అదంతా
- అదే టెర్రరిజం మిమ్మల్ని వెంటాడుతూ వస్తుంది"

## కేసీఆర్‌పై

# ప్రశ్నల వర్షం

- 50నిమిషాల పాటు ప్రశ్నించిన కమిషన్
- కాళేశ్వరం కమిషన్ ఎదుట ముగిసిన కేసీఆర్ విచారణ
- ఆనకట్టల నిర్మాణానికి ఎవరు నిర్ణయం తీసుకున్నారని ప్రశ్నించింది.
- ఆనకట్టల నిర్మాణానికి క్యాబినెట్ ఆమోదం ఉందా?
- కాళేశ్వరం ప్రాజెక్టుపై అన్ని అంశాలతో ఉన్న పుస్తకాన్ని కమిషన్‌కు అందజేసిన కేసీఆర్
- ఎంత నీరు నిల్వ చేయాలన్నది ఇంజినీర్లు చూసుకుంటారు
- బ్యారేజీల నిర్మాణ స్థలం ఎంపిక, మార్పు సాంకేతికపరమైన అంశం



## ఇలాంటి ప్రధానిని చూడలేదు..



**బెంగళూరు:** ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వంపై కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్ర ఆరోపణలు చేశారు. కాంగ్రెస్‌ను విడగొట్టేందుకు విశ్వ ప్రయత్నాలు చేసిందన్నారు. 11 ఏళ్ల మోదీ పాలనలో 33 తప్పులు చేశారని అన్నారు. దేశ యువతను తప్పుదోవ పట్టించి మోసం చేశారని ఆరోపించారు. కర్ణాటకలోని కలబురగి జిల్లాలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. వాల్మీకి కార్పొరేషన్ కుంభకోణానికి పాల్పడ్డారని ఆరోపిస్తూ ముగ్గురు కాంగ్రెస్ ఎంపీల నివాసాలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దాడులు నిర్వహించింది. దీనిపై ఎదురైన ప్రశ్నకు ఖర్గే స్పందించారు. "కాంగ్రెస్ పార్టీని విడగొట్టేందుకు మోదీ ప్రభుత్వం కుట్ర పన్నుతోంది. మా ఎంపీపై ఆరోపణలు చేసి దాడులు చేయిస్తోంది. కానీ, హస్తం పార్టీలో ఎలాంటి చీలిక రాలేదు. మేమంతా ఐక్యంగా ఉన్నాం" అని ఖర్గే బదులిచ్చారు.

**ఇలాంటి ప్రధానిని చూడలేదు..**

"11 ఏళ్ల మోదీ పాలనలో ఎన్నో తప్పులు జరిగాయి. మరెన్నో అబద్ధాలతో దేశ యువతను మోసం చేశారు. ఇన్నేళ్లలో ఆయన ప్రభుత్వం 33 తప్పులు చేసింది. నా రాజకీయ జీవితంలో అబద్ధాలు చెప్పి, యువత, పేదలను మోసం చేసి ఓట్లను అర్జించే ప్రధానిని ఎన్నడూ చూడలేదు. ఇప్పుడు మోదీని చూస్తున్నా. ఆయనకు ప్రజల గురించి ఆలోచన లేదు" అని ఆరోపించారు. లోక్‌సభలో డిప్యూటీ స్పీకర్ పదవిని ఖాళీగా ఉంచడాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. "లోక్‌సభలో డిప్యూటీ స్పీకర్ పదవిని ప్రతిపక్షానికి కేటాయించాలని గతంలో యూపీఏ ప్రభుత్వం ప్రతిపాదన చేసింది. కానీ, మోదీ సర్కార్ మాత్రం దాన్ని విస్మరించింది. ప్రతిపక్షానికి చిన్న పదవి కూడా ఇచ్చేందుకు వెనకడుగు వేస్తోంది. ఈ విషయంపై మోదీకి ఎన్నో సార్లు లేఖ రాశాను. కానీ, ఏ మాత్రం దీని గురించి పట్టించుకోలేదు. ఆయనకు ప్రజాస్వామ్యంపై విశ్వాసం లేదని దీన్ని బట్టి అవగతం అవుతోంది. " అని కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు విమర్శలు గుప్పించారు.

## విద్యార్థుల సమస్యలపై రాహుల్ ఆవేదన.. ప్రధాని మోదీకి లేఖ



**ఢిల్లీ:** దేశంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ ఈబీసీల హాస్టళ్లలో నెలకొన్న పరిస్థితులను మెరుగుపరచాలని కోరుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ లేఖ రాశారు. పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్పులను తగిన సమయంలో అందించి, విద్యార్థులను ఆదుకోవాలని రాహుల్ కోరారు. దేశంలోని దళిత, ఎస్టీ, ఈబీసీ, ఓబీసీ, మైనారిటీ విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన రెసిడెన్షియల్ హాస్టళ్లలో దయనీయ పరిస్థితులు నెలకొన్నాయని రాహుల్ ఆ లేఖలో ఆవేదన వ్యక్తం చేశారు. అణగారిన వర్గాల వారికి పోస్ట్-మెట్రిక్ స్కాలర్‌షిప్‌లలో జరుగుతున్న జాప్యాన్ని ఆయన తప్పుబట్టారు. బడుగు, బలహీన వర్గాలకు చెందిన 90 శాతం మంది విద్యార్థుల విద్యకు కలిగించే సమస్యలను వెంటనే పరిష్కరించాలని గాంధీ మోదీకి రాసిన లేఖలో పేర్కొన్నారు. ఇటీవల బీహార్‌లోని దర్భంగాలోని అంబేద్కర్ హాస్టల్‌ను తాను సందర్శించినప్పుడు అక్కడి అపరిశుభ్రమైన టాయిలెట్లు, అసురక్షిత తాగునీరు, మెస్ సౌకర్యాలు లేకపోవడం, లైబ్రరీలు, ఇంటర్నెట్ అందుబాటులో లేకపోవడాన్ని చూసినప్పుడు తనకు బాధ కలిగిందన్నారు. అలాగే అణగారిన వర్గాల విద్యార్థులకు పోస్ట్-మెట్రిక్ స్కాలర్‌షిప్‌లు అందించడంలో ఆలస్యం జరుగుతున్నదన్నారు. అక్కడి స్కాలర్‌షిప్ పోర్టల్ మూడు సంవత్సరాలుగా పనిచేయడంలేదని, 2021-22లో ఏ విద్యార్థికి కూడా స్కాలర్‌షిప్ లభించలేదని రాహుల్ పేర్కొన్నారు. ఇటువంటి వైఫల్యాలు దేశవ్యాప్తంగా విస్తృతంగా ఉన్నాయని, వీటిని పరిష్కరించడానికి ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని అన్నారు. అట్టడుగు వర్గాల యువత అభివృద్ధి చెందకపోతే , దేశం అభివృద్ధి చెందదనే విషయాన్ని అందరూ అంగీకరిస్తారని తాను భావిస్తానని ఆ లేఖలో రాహుల్ గాంధీ పేర్కొన్నారు.

## అమెరికాలో లూటీ...

లాస్ ఏంజిల్స్ : అగ్రరాజ్యంలోని లాస్ ఏంజెల్స్ ప్రాంతంలో ప్రస్తుతం గొడవలు జరుగుతున్నాయి. అక్కడ పరిస్థితి ఏమాత్రం బాగోలేదు. ప్రజలు వీధుల్లోకి వచ్చి గొడవలు చేస్తున్నారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తున్నారు.. ఇప్పటి అక్కడ భారీ స్థాయిలో నష్టం చోటుచేసుకుంది. కార్యాలయాలు మూతపడ్డాయి. ప్రభుత్వం అత్యవసర పరిస్థితిని విధించింది. పోలీసులు కర్ఫ్యూ విధిస్తున్నారు. అయినప్పటికీ నిరసనకారులు ఆగడం లేదు. ఇక కొన్నిచోట్ల నిరసనకారులు విధ్వంసాలకు పాల్పడుతున్నారు. ముఖ్యంగా షాపింగ్ మాల్స్ లో దొంగతనాలకు పాల్పడుతున్నారు. గుంపులుగా వెళ్లి లూటీలు చేస్తున్నారు. ఆ దారుణానికి సంబంధించిన దృశ్యాలు సోషల్ మీడియాలో విపరీతంగా కనిపిస్తున్నాయి. ముఖ్యంగా శ్వేత దేశంలో స్థిరపడిన ఇతర దేశస్తులు ఈ వీడియోలను సోషల్ మీడియాలో ప్రముఖంగా ప్రచారం చేస్తున్నారు. మొత్తంగా చూస్తే అమెరికాలో కూడా అత్యంత అధ్వానమైన పరిస్థితులు ఉన్నాయని తెలుస్తోంది.పిల్లిని ఒక గదిలో బంధిస్తే.. దానిపై దాడికి పాల్పడితే అది ఒక్కసారిగా ప్రతి దాడి చేసినట్టు.. లాస్ ఏంజిల్స్ లో కూడా పరిస్థితి అలానే ఉంది. అక్కడ ప్రజలు నిర్బంధించడంతో వారిలో ఆగ్రహం కట్టలు తెంచుకున్నది. ప్రభుత్వంపై తిరుగుబాటు మొదలైంది. పోలీసులపై దాడులు చేసే స్థాయికి దిగజారింది. అయితే కొంతమంది నిరసనకారులు సహనం కోల్పోయి అడ్డగోలుగా విధ్వంస కార్యక్రమాలు చేపడుతున్నారు. దుకాణాలలో లూటీలకు పాల్పడుతున్నారు. ప్రభుత్వ ఆస్తులకు నష్టం చేకూర్చుతున్నారు. అందువల్లే అక్కడ పోలీసులు కర్ఫ్యూ విధిస్తున్నారు.షాపింగ్ మాల్స్ మూసివేసినప్పటికీ దొడ్డి దారిన వెళ్తున్న నిరసనకారులు వాటిలో ఉన్న సామాగ్రి.. డబ్బులు దొంగిలిస్తున్నారు. అయితే ఈ తరహా దారుణాలు గత రెండు రోజుల వ్యవధిలో పెరిగిపోయాయని గ్లోబల్ మీడియాలో వార్తలు వస్తున్నాయి. ప్రపంచానికి నాగరికత నేర్పామని గొప్పలు చెప్పే అమెరికాలో ఇటువంటి దారుణాలు చోటు చేసుకోవడం నిజంగా ఆశ్చర్యకరంగా ఉందని అంతర్జాతీయ విశ్లేషకులు వ్యాఖ్యానిస్తున్నారు. అమెరికా కూడా ఒక సాధారణ దేశమేనని.. దానిని ప్రత్యేకంగా చూడాల్సిన అవసరం లేదని వారు ఉటంకిస్తున్నారు. " అమెరికాలో కూడా అంత గొప్పగా పరిస్థితి లేదు. ఇప్పటికే ట్రంప్ ఆధ్వర్యంలో అక్కడ ఏం జరుగుతుందో అర్థం కావడం లేదు.. రోజురోజుకు ప్రజలలో ఆగ్రహం పెరుగుతోంది. ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాలు ప్రపంచ వ్యాప్తంగా ప్రభావాన్ని చూపిస్తున్నాయి. ముఖ్యంగా ప్రపంచ దేశాలలో అమెరికా పరపతిని తగ్గిస్తున్నాయి.. ఇది ఎక్కడదాకా వెళ్తుందో తెలియదు. ఇప్పటికైతే జరుగుతున్న దారుణాలు విపరీతమైన పరిణామాలకు కారణమవుతున్నాయి. ఇదంతా చూస్తుంటే బాధ కలుగుతుందని" నెటిజన్లు సోషల్ మీడియాలో పేర్కొంటున్నారు. ఇప్పటికైనా ఈ సమస్య పరిష్కారానికి అమెరికా అధికార ప్రభుత్వం చొరవ తీసుకోవాలని వారు సూచిస్తున్నారు.

## శ్రీ అశోక్ సింఘాల్ శిశుమందిర్ రామాయంపేట పాఠశాల పునః ప్రారంభం..



**రామాయంపేట జూన్ 11 (సూర్య రేఖ)** రామాయంపేట శ్రీ అశోక్ సింఘాల్ శిశుమందిర్ పాఠశాల పునః ప్రారంభం కానుందని నిర్వాహకులు తెలిపారు. మొదటగా గాయత్రి యజ్ఞంతో ప్రారంభం అవుతుందన్నారు.పిల్లలకు పంచకోశాత్మక వికాసం,వ్యక్తి నిర్మాణం,ఆధారభూత విషయాలతో పాఠశాల పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ తక్కువ ఫీజులతో నాణ్యమైన విద్యా పాఠశాల ప్రత్యేకతలని తెలిపారు.ఈ పాఠశాలలో అడ్మిషన్లు ప్రారంభమయ్యాయన్నారు. ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు.

## నేడు రాజేంద్రనగర్,కిస్మత్ పూర్,హిమాయత్ సాగర్, లలో విద్యుత్ సరఫరాల అంతరాయం..



**రాజేంద్రనగర్/బండ్లగూడ,జూన్11(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ విద్యుత్ సెక్షన్ పరిధిలో గురువారం వివిధ మరమత్తుల నిమిత్తం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ దుర్గాప్రసాద్ తెలిపారు.సెక్షన్ పరిధిలో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఓల్డ్ జలాల్ బాబానగర్,న్యూజలాల్ బాబానగర్,249 పిల్లర్ నెంబర్,మహమ్మదాబాద్,హ్యాపీ హోమ్స్ ఫర్ టు,సహారా హోమ్స్ పరమారెడ్డిహిల్స్ విద్యుత్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2:30 నుండి సాయంత్రం 5:30 వరకు ఉప్పరపల్లి,చింతల్ మెట్,జలాల్ బాబానగర్, మహమ్మదాబాద్,హ్యాపీ హోమ్స్,హరినాథ్ రెడ్డి కాలనీ పరిసర ప్రాంతాలు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

**కిస్మత్ పూర్ లో...**

కిస్మత్ పూర్ విద్యుత్ సెక్షన్ పరిధిలో గురువారం మధ్యాహ్నం రెండున్నర నుండి సాయంత్రం 5:30 వరకు స్నేహిత హిల్స్ సబ్‌స్టేషన్ పరిధిలో గల ప్రాంతాలైన ఆరే మైసమ్మ ప్రధాన రహదారి,కాలిక నగర్,ఎన్ఎఫ్సీ కాలనీ,ఆదర్శనగర్ రోడ్ నెంబర్ 1, న్యూ కేర్ హాస్పిటల్,గాయత్రినగర్,వికాస్ నగర్, ద్వారకానగర్,యాదవ్ మిత్రకాలనీ,శిరిడి సాయిబాబాకాలనీ,ప్రశాంత్ నగర్,కమ్యూనిటీ హాల్, భారతినగర్,ఉదయం 9:30 నుండి 12:30 వరకు డాన్ బెస్కో విద్యుత్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన మ్యూచువల్ కాలనీ,ఖాళీ మందిర్,ఎన్ఎఫ్సీ కాలనీ, ఆదర్శనగర్,ఎక్సైజ్ అకాడమీ,సంధ్యానగర్,జిఆర్ నగర్,మాచన్నపల్లి ఎంక్లేవ్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ ఏ.మల్లేష్ రాజ్ తెలిపారు.

**హిమాయత్ సాగర్ లో...**

హిమాయత్ సాగర్ విద్యుత్ సెక్షన్ పరిధిలో వివిధ మరమత్రా నిమిత్తం గురువారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ అమర్ సింగ్ తెలిపారు.ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12:30 వరకు ఇండస్ ర్యాలీ,సంజయ్ గాంధీనగర్, భవానికాలనీ బైరాగిగూడ,శివసాయి నగర్,సుబ్రహ్మణ్యకాలనీ,రంగారెడ్డికాలనీ,దత్తాత్రేయ కాలనీ,వాల్మీకి ఆశ్రమం,శివపురి,గంధంగూడ గృహాలు,వాంటేజ్ విద్యుత్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన వాంటెడ్ కాంప్లెక్స్,అర్జెంట్స్ విల్లాస్ లలో మధ్యాహ్నం 2:30 నుండి సాయంత్రం 5 గంటల వరకు హిమాయత్ సాగర్,గంధంగూడ,వెస్ట్ అండ్ కాలనీ,శాంతినగర్,లక్ష్మీనగర్,హైదర్ షాకోట్ గ్రామం ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు వేస్తున్నట్లు సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ అమర్ సింగ్ తెలిపారు.విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాలని ఆయా సెక్షన్ల ఇంజనీర్లు కోరారు.

## రక్షణశాఖ సహకారంతో ఎస్ఎల్‌బీసీ సొరంగం పనులు

-మొదటిపేజీ తరువాయి

జరిగిన భేటీలో ఆర్మీ, ఎయిర్ ఫోర్స్ నుంచి ఎస్ఎల్‌బీసీ సొరంగం పూర్తి చేయడానికి సహకారం కావాలని కోరగా.. అంగీకరించినట్టు చెప్పారు. శ్రీశైలం పులుల సంరక్షణ కేంద్రంగా ఉన్నందున హెలికాప్టర్ సర్వే చేసి.. తదుపరి పనులు మొదలు పెట్టాలని చూస్తున్నామన్నారు. ఆర్మీలో ఉన్న కల్నల్ పరీక్షిత్ మెహరా, సరిహద్దు రోడ్డు సంస్థమాజీ డీజీ జనరల్ హర్పాల్ సింగ్‌ను డిప్యూటేషన్‌పై తెలంగాణకు పంపేందుకు కేంద్రం అంగీకరించిందన్నారు. పరీక్షిత్ మెహరాను ప్రత్యేక కార్యదర్శిగా, జనరల్ హర్పాల్‌సింగ్‌ని గౌరవ సలహాదారుగా తీసుకుంటున్నామని తెలిపారు.వీరిద్దరి సహకారంతో రాష్ట్రంలో చేపట్టిన అన్ని సొరంగాల నిర్మాణాలు పూర్తి చేస్తామన్నారు. డెన్మార్క్ నుంచి అత్యాధునిక ఎలక్ట్రో మాగ్నటిక్ సర్వే పరికరాలు తీసుకొస్తున్నామని వివరించారు. వీటి ద్వారా 44 కి.మీ మొత్తం సొరంగం భూమిపై నుంచే.. భూమి లోపల కిలోమీటరు వరకు పరిస్థితి తెలుసుకుని తదుపరి చర్యలకు ఉపకరిస్తుందన్నారు.ఈ సర్వే ద్వారా సొరంగం వాస్తవ పరిస్థితి అంచనా వేయొచ్చన్నారు. హెలికాప్టర్‌కు లైడార్ కూడా ఏర్పాటు చేసి సర్వే చేస్తామని ఉత్తమ్ కుమార్‌రెడ్డి వివరించారు.

## విధులకు హాజరుకండి..

**నాగాల పేరిట ఉద్యోగాలు కోల్పోకండి**

**కేకే 5 గని మేనేజర్ శంభు నాథ్ పాండే**



**మందమర్రి,జూన్11(సూర్య రేఖ)** గైర్హాజరు కార్మికులు విధులకు హాజరు కావాలని నాగాల పేరిట ఉద్యోగాలు కోల్పోవద్దని కేకే 5 గని మేనేజర్ శంభు నాథ్ పాండే కోరారు.బుధవారం ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు కేకే 5 గని పై గైర్హాజరు కార్మికులకు కౌన్సిలింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి మేనేజర్ మాట్లాడుతూ..ఏ సంస్థలో లేని విధంగా సింగరేణిలో ఉన్నత వేతనాలు ఉన్నాయని,కార్మికులకు విధుల వద్ద ఏమైనా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని,తద్వారా పరిష్కార మార్గం దొరుకుతుందని అన్నారు.16 మాస్టర్లు భూగర్భ కార్మికులు,ఊపరితల కార్మికులు 20 మస్టర్లు పతినెలా చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు.వారిలో మార్పు వచ్చి విధులకు హాజరయ్యే వరకు ఇకపై ప్రతినెలా గైర్హాజరు కార్మికులకు కౌన్సిలింగ్ నిర్వహిస్తామని తెలిపారు.విధులకు గైర్హాజరు అవుతూ అటు వారి కుటుంబాలకు,ఇటు సింగరేణి సంస్థకు భారం కావద్దని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో వెంటిలేషన్ అధికారి శంకర్,సంక్షేమ అధికారిని ఆకుల రవళి,కార్యాలయ సూపరిండెంట్ సముద్రాల బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## భూభారతి సద్వినియోగం చేసుకోవాలి..

**తహసిల్దార్ రజనీకుమారి**



**రామాయంపేట,జూన్11(సూర్య రేఖ)** రైతు సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం చేపట్టిన భూభారతి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని రామాయంపేట తహసిల్దార్ రజనీకుమారి అన్నారు.బుధవారం రామాయంపేట మండలం ప్రగతి ధర్మారం గ్రామంలో భూభారతి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా రైతుల నుండి వచ్చే దరఖాస్తులను స్వీకరించారు.ఏళ్ల తరబడి ఉన్న భూ సమస్యల పరిష్కారానికి ఇది చక్కని అవకాశం అని రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ సందర్భంగా రైతులు పెద్ద ఎత్తున పాల్గొని తమ సమస్యలను దరఖాస్తు రూపంలో అందజేశారు.

## నేడే జిల్లా కేంద్రంలో బిజెపి కార్యకర్తల ముఖ్య సమావేశం...



**శివంపేట,జూన్11(సూర్య రేఖ)** మెదక్ జిల్లా బిజెపి పార్టీ కార్యాలయంలో గురువారం రోజున ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించనున్నట్లు జిల్లా బిజెపి అధ్యక్షుడు వాల్దాస్ మల్లేష్ గౌడ్ తెలిపారు.11 ఏళ్ల మోడీ ప్రభుత్వం సంకల్పంతో పాటు వివిధ పార్టీ కార్యక్రమాలపై చేర్చించనున్నట్లు తెలిపారు.త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థుల గెలుపు పై కృషి చేయాలని కార్యకర్తలకు,నాయకులకు అవగాహన కల్పించనున్నారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే విక్రమ్ రెడ్డి,ఎండల లక్ష్మీనారాయణ హాజరుకానున్నారు.కావున జిల్లాలోని భారతీయ జనతా పార్టీ నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యల హాజరై విజయవంతం చేయగలరు.

## ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య....,మెరుగైన సౌకర్యాలు

**ధర్మపురి,జూన్ 11** ధర్మపురి మండలం కమలాపూర్ గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులతో జిల్లా విద్యాధికారి కె రాము గారు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్థుల తల్లిదండ్రులకు వివరిస్తూ ప్రభుత్వ పాఠశాలలో తమ పిల్లలను చేర్పించాలని కోరారు.కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఉపాధ్యాయుడు నూనావత్ రాజేష్ తన ముగ్గురు పిల్లలు అనిరుధ్, అన్విత,అక్షర లను కమలాపూర్ ప్రభుత్వ పాఠశాలలో చేర్పించారు.

# ఆయిల్ ఫామ్ సాగులో మెదక్ జిల్లా ఆదర్శంగా నిలవాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**శివంపేట,జూన్11(సూర్య రేఖ)....** రైతుల అభ్యున్నతి రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వ రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని ఆయిల్ ఫామ్ సాగుతో స్థిరాదాయం పొందాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. శివంపేట మండలంలోని రత్నాపూర్ గ్రామంలో జిల్లా ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో మెగా ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్ కార్యక్రమాన్ని జిల్లా,ఉద్యానవన శాఖ అధికారి ప్రతాప్ సింగ్,జిల్లా వ్యవసాయ అధికారి వినయ్,ఏడిఏ సంధ్యారాణి,ఆయిల్ ఫామ్ కంపెనీ సీఈవో వీరారెడ్డి,మండల వ్యవసాయ అధికారులు,ఆయిల్ ఫామ్ సిబ్బంది,రైతులతో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..మెదక్ జిల్లా ఆయిల్ పామ్ తోటల సాగుకు అనుకూలంగా వుందని,ఐఐఓపిఆర్ ఆయిల్ పామ్ పరిశోదన స్థానం,పెదవేగి శాస్త్రవేత్తలు జిల్లాను సందర్శించి ధృవీకరించగా 2023-24 సంవత్సరం నుండి జిల్లాలో ఆయిల్ ఫాం పంటను ప్రోత్సహించడం జరిగిందని తెలిపారు. మెదక్ జిల్లాలో 2023-24 సంవత్సరంలో 78 మంది రైతులు 336 ఎకరాలలో,2024-25 సంవత్సరం లో 152 రైతులచే 533 ఎకరాల ఆయిల్ పామ్ సాగు చేపట్టడం జరిగినది. ఈ సంవత్సరం అనగా 2025-26 సంవత్సరానికి మెదక్ జిల్లాకు 2500 ఎకరాలలో ఆయిల్ పామ్ తోటల సాగు చేయుటకు ప్రణాళికా చేసుకోవడం జరిగిందన్నారు. ఇప్పటివరకు 1545 ఎకరాలకు రైతులు రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగిందన్నారు. అందులో నుండి 771 ఎకరాలు ఆయిల్ పామ్ తోటలు పెట్టడానికి సిద్ధంగా ఉన్నాయన్నారు. మెదక్ జిల్లాలో ఆయిల్ పామ్ సాగు నిమిత్తం రైతులకు మొక్కలు సరాఫరా చేయుటకు ఎమ్మెస్ లివ్ పామ్ రిసోర్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపనీ వారు చెల్మెడ గ్రామం నిజాంపేట్ మండలంలో 40 ఎకరాల స్థలంలో నర్సరీని స్థాపించడం జరిగిందని తెలిపారు. ఉద్యాన శాఖ ద్వారా ఆయిల్ పామ్ సాగు చేపట్టు రైతులకు మొక్కలపై



రూ. 11,001 రాయితితో పాటు నాలుగు సంవత్సరములు తోట నిర్వహణ,అంతర పంటల సాగు కొరకు ఎకరాకు సంవత్సరానికి రూ. 4,200 చొప్పున మొత్తంగా రూ. 16,800 రాయితీ సొమ్మును రైతుల ఖాతాకు జమ చేయబడునన్నారు. ఆయిల్ ఫాం సాగు స్థిరమైన ఆదాయాన్ని అందిస్తుందని,రైతులు నష్టపోవడం జరగదని అందుచేత రైతులు ఆయిల్ ఫామ్ సాగుపై దృష్టి పెట్టాలన్నారు. శివంపేట మండలం రత్నాపూర్ గ్రామంలో బానోత్ బోని,భానోత్ రవి 7.30 ఎకరాలలో ఆయిల్ ఫామ్ సాగు చేయడానికి ముందుకు వచ్చినందుకు ఉద్యానవన వ్యవసాయ శాఖ తరపున వారిని కలెక్టర్ అభినందించారు. రత్నాపూర్ గ్రామంలో రైతులు 7.30 ఎకరాల ఆయిల్ ఫామ్ గాను 428 మొక్కలు నాటడం జరిగిందన్నారు. ఇందుకుగాను 2.90 లక్షల సబ్సిడీ మూడు సంవత్సరాల్లో మంజూరు అవుతుందన్నారు. ఆయిల్ ఫాం సాగుకు ఒక ఎకరాకు లక్షన్నర నికర ఆదాయం చేకూరుతుందన్నారు. ఇదేవిధంగా ఏడెకరాలలో ఆయిల్ ఫామ్ సాగు చేసినట్లయితే రూ. 10 లక్షల ఆదాయం ఆశాజనకంగా చేకూరుతుందన్నారు. ఆయిల్ ఫాం పంటకు పాడు చేసే విధంగా ఏ ఇతర జంతువుల బెడద ఉండదని తెలిపారు. ఇప్పుడు వేసిన ఆయిల్ ఫామ్ పంటను మూడు సంవత్సరాలు జాగ్రత్తగా కాపాడుకుంటే నాలుగో సంవత్సరం నుంచి మంచి గిట్టుబాటు ధర ఆదాయం చేకూరుతుందన్నారు. ఆయిల్ ఫాం పంటను జిల్లాలో అధిక మొత్తంలో సాగు చేయాలని,మండల వ్యవసాయ అధికారులు రైతులు దగ్గరకు వెళ్లి ఆయిల్ పంట పూర్తి వివరాలను రైతులకు అవగాహన చేయడం జరుగుతుందని తద్వారా రైతులందరూ ఆయిల్ ఫామ్ సాగుకు ముందుకు రావాలి అన్నారు. రైతుల అభ్యున్నతి రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వ రాయితీలను సద్వినియోగం చేసుకొని సుస్థిర వ్యవసాయం దిశగా అడుగులు వేస్తూ ముందుకు పోవాలన్నారు. మెదక్ జిల్లాలోని రైతులు ఆయిల్ పామ్ సాగుపై అవగాహన పెంచుకొని అధిక విస్తీర్ణంలో ఆయిల్ పామ్ సాగు చేపట్టి ఇతర పంటల కంటే అధిక దిగుబడి, లాభం పొందవలసిందిగా కలెక్టర్ సూచించారు. వ్యవసాయ విస్తరణ అధికారులు,లివ్ పామ్ రిసోర్సెస్ కంపెనీ ఎండి వీరా రెడ్డి,మేనేజర్ కృష్ణ రావు,ప్రతినిధిధులు,మైక్రో ఇరిగేషన్ ప్రతినిధులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# దశ మారుతున్న దామర చెరువు..








**ఎమ్మెల్యే రోహిత్ రావు చొరవతో వేగంగా అభివృద్ధి పనులు..**
**ఇప్పటివరకు రూ.7 కోట్ల అభివృద్ధి పనులు..**

**రామాయంపేట,జూన్11(సూర్యరేఖ)** మెదక్ నియోజకవర్గంలోని రామయంపేట మండలం దామరచెరువు గ్రామానికి మహర్దశ పట్టుకుంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు ప్రత్యేక దృష్టి సారించి దామరచెరువు గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేయడం జరిగింది. అంతకు ముందే గ్రామంలో అభివృద్ధి పనులను వేగవంతం చేయడం ప్రారంభించారు. మొట్టమొదటగా ఇక్కడ లేనివిధంగా గ్రామంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయడం జరిగింది. రూ. 2 కోట్లతో బీటి,సిసి,రోడ్డుతో పాటు ఇందిరమ్మ ఇండ్లకు ఐదున్నర కోట్లతో పనులు ప్రారంభించడం జరిగింది. అంతేకాకుండా చర్చి కాంపౌండ్ లో అంగన్వాడి పాఠశాల,ప్రభుత్వ దవాఖాన వద్ద టాయిలెట్లను నిర్మించేందుకు నిధులు విడుదల చేయడం జరిగింది. ఈ పనులు కూడా వేగవంతంగా జరుగుతున్నాయి. గతంలో ఎప్పుడు కూడా ఈ విధంగా అభివృద్ధి పనులు జరగకపోవడం ఇప్పుడు ముమ్మరంగా పనులు జరుగుతుండడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రతి వాడవాడలో సిసి రోడ్లు,గ్రామం నుండి వెళ్లే రోడ్డు బిటి,సిసి రోడ్డుగా పనులు చేయడం పట్ల గ్రామస్తులతో పాటు గిరిజనులు ఎంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు. తమ గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్న మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావుతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు చౌదరి సుప్రభాత రావుకు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని ప్రజలు అంటున్నారు.

**-చెప్పడం కాదు చేతుల ప్రభుత్వం మాది..**
**టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి చౌదరి సుప్రభాత రావు..**

కాంగ్రెస్ ప్రభుత్వం మొదటి నుంచి చెప్పుడు మాటలు కాదు చేతుల ప్రభుత్వం. ఇప్పుడు కూడా అదే నిజం చేస్తున్నాం. అభివృద్ధి పనులకు శంకుస్థాపనతో పాటు పనులు కూడా అదే తరహాలో జరుగుతున్నాయి. దామరచెరువు గ్రామాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశారు. కానీ మేము అలా చేయలేదు. మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావ్ ప్రత్యేక చొరవత గ్రామాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళుతున్నాం. అదేవిధంగా అభివృద్ధి పనులు కూడా ఎక్కడలేని విధంగా చేయడం జరుగుతుంది. గ్రామస్తులకు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్నాం.



**-ఎమ్మెల్యే రోహిత్ రావుకు రుణపడి ఉంటాం..**
**మాజీ సర్పంచ్ పడాల శివప్రసాద్ రావు..**

గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని ఎన్నికలకు ముందు ఎమ్మెల్యే రోహిత్ రావ్ చెప్పారు. అంతకుమించి అభివృద్ధి పనులకు నిధులు విడుదల చేయించడంలో ఎంతో కృషి చేస్తున్నారు. దీంతో గ్రామంలో రూపురేఖలే మారిపోతున్నాయి. ఏక్కడ కూడా మట్టి రోడ్డు కనిపించకుండా బీటీ,సిసి రోడ్లు వేయించడం జరుగుతుంది. గతంలో ఎన్నడూ లేనివిధంగా గ్రామం అభివృద్ధి దిశలో వెళుతుంది. ఇది ఎమ్మెల్యే మైనాంపల్లి రోహిత్ రావు చొరవతోనే. ఆయనకు గ్రామస్థులం ఎల్లప్పుడు రుణపడి ఉంటాం.

## 350 హెచ్ పి సబ్ మెర్సిబుల్ పంపు మోటర్ ను ప్రారంభించిన జిఎం



**మందమర్రి,జూన్11(సూర్య రేఖ)** కార్మిక కుటుంబాల సౌకర్యార్థం నీటి ఎద్దడిని నివారించేందుకు మందమర్రి ఏరియాలో నూతనంగా ఏర్పాటు చేసిన 350 హెచ్పీ సామర్థ్యం గల సబ్ మెర్సిబుల్ పంపు మోటర్ ను సింగరేణి ఏరియా జిఎం జి దేవేందర్ ప్రారంభించారు. బుధవారం చతులా పూర్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పంపు మోటర్ ను ప్రారంభించిన అనంతరం జిఎం మాట్లాడుతూ..ఏరియాలోని కేకే 5 గని నుండి వచ్చే నీటి సరఫరా అనివార్య కారణాల వల్ల కొంతకాలం నీటిని నిలుపుదల చేయబడుతుందని,కార్మిక కుటుంబాల సౌకర్యార్థం కేకే 1 గని నీటిని బోర్ వెల్ ద్వారా పైకి తీసుకువచ్చి,ఫిల్టర్ బెడ్ లో నీటిని శుభ్రం చేసి అనంతరం కార్మిక కాలనీలకు సరఫరా చేసేందుకు 350 హెచ్ పి సామర్థ్యం గల సబ్ మెర్సిబుల్ నూతన పంపు సెట్ ను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ ఎజిఎం ఈ అండ్ ఎం వెంకట రమణ,పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్,సివిల్ ఎస్ఈ రాము,సివిల్ ఎస్ఈ జయప్రకాష్,కేకే ఓసి ఇంజనీర్ నాగ సంతోష్,సివిల్ సూపర్వైజర్ రాకేష్,అధికారులు,ఫోర్ మెన్లు తదితరులు పాల్గొన్నారు.

## మోయలేని భారంగా మారిన ప్రైవేట్ చదువులు ఫీజుల నియంత్రణ ఎలా..?



**ముస్తాబాద్,జూన్11(సూర్య రేఖ):** ముస్తాబాద్ మండల కేంద్రంలో విద్యార్థులకు పాఠశాలలు ప్రారంభమైనందున పిల్లలను తమ తల్లితండ్రులు ప్రైవేట్ పాఠశాలలకు పంపేందుకు ఇష్టపడుతున్నారు. వారి నమ్మకాన్ని అవకాశంగా మలుచుకుంటున్న ప్రైవేట్ పాఠశాలలు అధిక ఫీజులు వసూలు చేస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రైవేట్ పాఠశాలలో ఫీజుల నియంత్రణకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలలో చదివించాలంటే వారి రెక్కలు,ముక్కలు చేసుకొని కష్టపడి పనిచేసిన డబ్బంతా పిల్లల ఫీజుల కోసం ఖర్చు చేస్తున్నారని తల్లితండ్రుల నమ్మకాన్ని అవకాశంగా మలచుకుంటున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రైవేట్ పాఠశాలలో ఫీజుల నియంత్రణకు ప్రత్యేక చట్టం తీసుకురావాలని కోరారు. అనధికార పాఠశాలలపై వెంటనే తగు చర్యలు తీసుకొని,విద్యను వ్యాపారంగా మార్చుకున్న పాఠశాలలపై తగిన చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. మహిపాల్,కుంట శ్రీను, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## సింగితం గ్రామంలో రెవెన్యూ సద్దస్సుకు అపూర్వ స్పందన





**అందోల్,జూన్11(సూర్య రేఖ)** సింగితం గ్రామంలో రెవెన్యూ సద్దస్సుకు ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఈ సదస్సుకు తహసీల్దార్ ఆశాజ్యోతి,కాంగ్రెస్ పార్టీ యూత్ మాజీ అధ్యక్షులు ప్రభాకర్,మాజీ ఎంపీటీసీ శశికాంత్ పటేల్,డీసీసీబీ మాజీ డైరెక్టర్ వీరేశం రఫిక్ రాజుకుర్మాలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ యూత్ అధ్యక్షులు ప్రభాకర్ మాట్లాడుతూ..భూములకు సంబంధించిన ప్రతి ఒక్క సమస్యను దరఖాస్తు చేసుకోవాలని,ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డీసీసీబీ డైరెక్టర్ వీరేశం తెలిపారు. ఈ రెవెన్యూ సద్దసుకు రైతులు,ప్రజలు భారీగా పాల్గొని వారి భూమికి సంబంధించిన సమస్యలను తహసీల్దార్ కు తెలియజేశారు. అనంతరం తహసీల్దార్ మాట్లాడుతూ..ప్రతి ఒక్క సమస్యను విలువెంటనే పరిష్కారం అయ్యేలా చూస్తానని హామీ ఇచ్చారు.

# కేంద్ర ప్రభుత్వ అమలు చేస్తున్న మతోన్మాద, కార్పోరేట్ విధానాలను తిప్పికోడతాం

**జులై 9 న దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి**
**సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఏ.మహేందర్ రెడ్డి**



**శివంపేట,జూన్11(సూర్య రేఖ)** కేంద్ర ప్రభుత్వ అమలు చేస్తున్న మతోన్మాద,కార్పోరేట్ విధానాలను తిప్పికోడతామని,జులై 9 న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఏ.మహేందర్ రెడ్డి అన్నారు. సీఐటీయూ ముఖ్య కార్యకర్తల సమావేశం శివంపేట మండలంలోని దొంతి గ్రామంలోని జీవన్ దివ్య ఫంక్షన్ హాల్లో అసిఫ్ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై అయన మాట్లాడుతూ..కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను మార్చి 4 లేబర్ కొడ్స్ తీసుకువచ్చిందని,లేబర్ కోడ్స్ అమలు చేయడం అంటే కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను నిర్వీర్యం చేయడమేనని అన్నారు.కేంద్ర ప్రభుత్వం మెడలు వంచేందుకు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జూలై 9 న దేశ వ్యాప్త సమ్మె నిర్వహిస్తున్నామని తెలిపారు.కార్పొరేట్ సంస్థలకు మేలు చేసే విధానాలను అమలు చేయడానికి కేంద్ర ప్రభుత్వం కుట్రలు చేస్తుందని అన్నారు.పని గంటలు పెంచి కార్మికుల శ్రమను పెట్టుబడిదారులకు దోచిపెట్టే హక్కు కేంద్ర ప్రభుత్వంకు ఎక్కడిదాని అన్నారు.లేబర్ కోడ్స్ అమలు కావడం వలన మహిళా కార్మికులకు రక్షణ లేకుండా పోతుందని అన్నారు.కార్మికులు యాజమాన్యలతో చేసే సమిష్టి బేరసారాల హక్కు లేకుండా పోతుందని అన్నారు.ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ పరం చేస్తున్నారని అన్నారు.కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి చేసి లేబర్ కోడ్స్ అమలు చేయించడానికి ప్రయత్నం చేస్తుందని,ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం 8 గంటల పనిని 12 గంటలకు పెంచిందని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం చేసే ఒత్తిడికి తలోగ్గకుండా ఉండాలని అన్నారు.జూలై 9 న జరిగే దేశవ్యప్త సమ్మె కేంద్ర ప్రభుత్వం కండ్లు తెరిపించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కే.మల్లేష్,విద్యుత్ రంగం జిల్లా కార్యదర్శి గుడల రవీంద్ర ప్రసాద్ శంకర్ ప్రభాకర్,లక్మన్,వసంత,శ్రీకాంత్,నరేష్,యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# హద్దు మీరి సామాజిక మాధ్యమ ఉచ్చులో పడకండి

**ఎస్సై శివనేతి రాజశేఖర్**




**మందమర్రి,జూన్11(సూర్య రేఖ)**రాజకీయ వికాసపు వ్యక్తీకరణకు సోషల్ మీడియా నేడు ఆలంబనగా నిలిచిందని,సామాజిక మాధ్యమాల్లో విద్వేషాలు రెచ్చగొట్టేలా వ్యాఖ్యానాలు,ఉద్దేశపూరితమైన పోస్టులు పెడితే కఠిన చర్యలు తప్పవని మందమర్రి ఎస్సై శివనీతి రాజశేఖర్ హెచ్చరించారు.బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ..ప్రజల మధ్య కుల మత,ప్రాంతీయ విద్వేషాలు రగిలించేలా ఉండే పోస్టులు వీడియోలు ఫోటోలు,దుష్ప్రచారాలు షేర్ చేయడం చట్టవిరుద్ధమని స్పష్టం చేశారు. ఫేస్బుక్,ట్విట్టర్,ఇన్ స్టా గ్రామ్,వాట్సాప్ వేదికగా శాంతి భద్రతలకు భంగం కలిగించేలా,సామాజిక మాధ్యమాల్లో ఇతరులను కించపరిచే విధంగా పెట్టే పోస్టులపై కేసులు నమోదు చేయనున్నట్టు తెలిపారు. ముఖ్యంగా తెలియని వీడియోలు,ఫోటోలు ఎటువంటి ధృవీకరణ లేకుండా షేర్ చేసినా,ఫార్వర్డ్ చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఇలాంటి పోస్టుల కోసం ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.వాట్సప్ గ్రూపుల్లో ఇటువంటి కంటెంట్ ఫార్వర్డ్ అయితే గ్రూప్ అడ్మిన్లపై కూడా బాధ్యత ఉండబోతుందని తెలియజేశారు.ఇకపై సోషల్ మీడియాలో ఎవరైనా పోస్టులు ఫార్వర్డ్ చేయాలని అనుకుంట ,దానిని ఎవ్వరూ పెట్టారో,విషయం ఏమిటో పూర్తిగా తెలుసుకుని,ఎవరిని కించపరిచే విధంగా లేదని ధృవీకరించిన పిదప పోస్ట్ చేయాలని సూచించారు.

# మైలార్ దేవ్ పల్లి డివిజన్ సమస్యల పరిష్కారమే ధ్యేయం





**కనీస మౌలిక సదుపాయాల కల్పనకు దశలవారిగా చర్యలు..**
**రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి**

**రాజేంద్రనగర్,జూన్11(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని మైలార్ దేవ్ పల్లి డివిజన్లో సమస్యల పరిష్కారానికి తాను నిరంతరం శ్రమిస్తానని రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.ప్రజల సమస్యల పరిష్కారానికి ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులతో చర్చించి పరిష్కారం చూపుతామని వివరించారు.మైలార్ దేవ్ పల్లి డివిజన్ లక్ష్మిగూడ బృందావన్ కాలనీలో డ్రైనేజీ పైప్ లైన్ వ్యవస్థ లేకపోవడంతో స్థానికులు సమస్యను పరిష్కరించాలని తోకల శ్రీనివాస్రెడ్డిని ఆశ్రయించారు.దీంతో ఆయన బుధవారం జలమండలి అధికారులు,పార్టీ నాయకులు,స్థానిక ప్రజలతో కలిసి పర్యటించారు.ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ. సాధ్యమైనంత త్వరగా పైపులైన్ పనులకు ప్రణాళికలు సిద్ధం చేసి పనులు ప్రారంభమయ్యేలా చూస్తామన్నారు. త్వరలోనే పనులు ప్రారంభమవుతాయని స్థానికులకు తెలిపారు. పైపులైన్లను ఏర్పాటు చేశాక ప్రజల రాకపోకల కు ఇబ్బందులు తలెత్త కుండా రోడ్డును సైతం నిర్మించడం జరుగుతుందన్నారు.



దీంతో పాటు వీధిదీపాలు పరిసరాల పరిశుభ్రతపై దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు.డివిజన్ పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను త్వరితగతిన దశలవారీగా పరిష్కరించడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు.ప్రజలకు సమస్యలు తలెత్తకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో హనుమంత్ రెడ్డి అడికే జనార్ధన్,డివిజన్ ప్రెసిడెంట్ పాండు యాదవ్,అడికే శివ రఘునాథ్ మన్మోహన్ రెడ్డి తలారి చిన్న సచిన్ ధనరాజ్ రజనీకాంత్ అరుణ్ మాలతి నరసింహ రవీందర్ శంకర్ రెడ్డి రాజు శంకర్,జీహెచ్ ఎంసీ ఏఈ నరసింహమూర్తి వర్కింగ్ స్పెక్టర్ రాహుల్ జలమండలి సూపర్వైజర్ ప్రసాద్ జీహెచ్ఎంసీ సిబ్బంది,స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతా..

**బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో**
**రూ.7.30 కోట్లతో అభివృద్ధి పనులు..**
**ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్**



**బండ్లగూడ,జూన్11(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు.బుధవారం బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో రూ.7.30 కోట్లతో వివిధ ప్రాంతాలలో అభివృద్ధి పనులకు ఆయన స్థానికులతో కలిసి శంకుస్థాపనలు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ ని అన్ని రంగాలలో ఆదర్శంగా అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు.ప్రతి మున్సిపాలిటీ,డివిజన్ లో అవసరమైన అభివృద్ధి పనులు యుద్ధ ప్రాతిపదికన చేపడుతున్నామన్నారు.ప్రజా సంక్షేమం,అభివృద్ధి కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని తెలిపారు.అండర్ గ్రౌండ్ డ్రైనేజీ,సీసీ రోడ్ల నిర్మాణంతో పాటు మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తామని తెలిపారు.సీసీ రోడ్లతో పాటు అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని అధికారులను ఆదేశించారు.నియోజకవర్గంలో అన్ని ప్రాంతాల లో మెరుగైన సౌకర్యాలు కల్పిస్తూ..కాలనీలను అన్ని రంగాల్లో ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని అన్నారు. సమస్యలను ఒక్కొకటిగా అధిగమిస్తూ శాశ్వత పరిష్కారం చూపుతున్నామని,అభివృద్ధి పనులకు నిధుల కొరత లేకుండా ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. భవిష్యత్తు లో జనాభా పెరుగుదలను దృష్టిలో పెట్టుకుని ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపర్చే దిశగా పనులు చేపడుతున్నామని ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ వెల్లడించారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ శరత్ చంద్ర,డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ యాదయ్య,అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ రాజ్ కుమార్,మాజీ మేయర్ మహేందర్ గౌడ్,మాజీ డిప్యూటీ మేయర్ రాజేందర్ రెడ్డి,మాజీ కార్పొరేటర్లు పద్మావతి పాపయ్యయాదవ్ సంతోషి రాజిరెడ్డి నాయకులు కార్యకర్తలు,మహిళలు,కాలనీ వాసులు కాలనీ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నర్సాపూర్ నియోజకవర్గ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా కమలా పూల్ సింగ్..



**శివంపేట,జూన్11(సూర్య రేఖ)**మెదక్ జిల్లా శివంపేట మండలం చెన్నాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు మండల మాజీ జెడ్పిటిసి కమలాపూల్ సింగ్ నర్సాపూర్ నియోజకవర్గ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా బుధవారం రోజున రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు సునీతారావు చేతులమీదుగా నియామక పత్రాన్ని కమలా పూల్ సింగ్ తీసుకోవడం జరిగింది.కాంగ్రెస్ పార్టీలో కమలా పూల్ సింగ్ అహర్నిశలు కృషి చేసి పార్టీ బలోపేతానికి తను వంతు కృషిగా అనునిత్యం సేవలందించినందుకు గాను ఆమెకు ఈ అపూర్వ గౌరవం దక్కింది.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..తన నియామకం కోసం కృషి చేసినటువంటి నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డికి,సుహాసిని రెడ్డికి, నాయకులకు,కార్యకర్తలకు,శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్,పులి మామిడి నవీన్ గుప్తాకు,చింతల కర్ణాకర్ రెడ్డికి చింతల వెంకటరామిరెడ్డికి,కొడకాంచి శ్రీనివాస్ గౌడ్ కు,నాయకులకు,కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.తనపై నమ్మకంతో ఇచ్చినటువంటి పదవికి తన సాయశక్తుల కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి విధేయురాలుగా పనిచేసి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఆమె తెలిపారు.

# మోడీ ప్రభుత్వ విజయాలను ప్రజల్లో తీసుకెళ్లాలి





**ప్రతి గ్రామంలో మొక్కలు నాటాలి..**

**బిజెపి రాష్ట్ర నేత కొయ్యల ఏమాజి పిలుపు**

**బెల్లంపల్లి,జూన్11 (సూర్యరేఖ)** ప్రధాన మంత్రి నరేంద్రమోడీ 11 సంవత్సరాల పాలనలో సాధించిన విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ జడ్పిటిసి కొయ్యల ఏమాజి పిలుపుఇచ్చారు. ఈకన్నెపల్లి మండలంలోని మాడవెల్లి గ్రామంలో బిజెపి మండల కార్యవర్గ సమావేశం నూతనంగా అధ్యక్షులుగా ఎన్నికైన మైదం ఆశన్న అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మోడీ 11 సంవత్సరాల పాలనలో దేశం అనేక విజయాలు సాధించిందని అన్నారు. భారతీయులకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు తెచ్చారని తెలిపారు.రైతుల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని వివరించారు. రామగుండం ఎరువులు ఫ్యాక్టరీని రూ.34 వేల కోట్లు మంజూరు చేసి ఎరువుల కొరత లేకుండా చేశారని గుర్తు చేశారు.బిజెపి ప్రభుత్వం సాధించిన విజయాలను ప్రజల్లో తీసుకెళ్లాలి తీసుకెళ్లి ప్రజల చైతన్య వంతెన చేయాలని సూచించారు.ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా స్వాతంత్ర్య దినోత్సవం వరకు ప్రతి గ్రామంలో మొక్కలు నాటాలని అన్నారు.ప్రతి బిజెపి కార్యకర్తలు 11 మొక్కల చొప్పున నాటాలని పిలుపునిచ్చారు.మడవెల్లిలో కొయ్యల ఏమాజి మొక్క నాటారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు మైదా ఆశన్న,జిల్లా కార్యదర్శి గోవర్ధన్, సీనియర్ నాయకులు కేశవరెడ్డి,అసెంబ్లీ కన్వీనర్ సంతోష్ కుమార్,మాజీ మండల అధ్యక్షులు బేర రామయ్య యాదవ్,మాజీ సర్పంచ్ రాజయ్య, శనిగరపు శ్రావణ్ కుమార్,అరవింద్,పోషం,సాయి పటేల్,తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ..



**నిజాంపేట,జూన్11(సూర్యరేఖ)** మండల పరిధిలోని రాంపూర్ గ్రామానికి చెందిన కేశల యాదగిరి రూ.31వేల సీఎంఆర్ఎఫ్ మంజూరు కావడంతో బుధవారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు అనూపరాజు,చేతుల మీదుగా బాధిత కుటుంబానికి అందించారు. సీఎంఆర్ఎఫ్ చెక్కులకు సహకరించిన మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు,మైనంపల్లి హనుమంతరావు,లకు గ్రామస్తుల తరఫున కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు జెల్లా లక్ష్మణ్ గౌడ్,యాడారంయాదగిరి,జెల్లా వెంకట్ గౌడ్,కేశాల రాములు,జెల్లా అశోక్ గౌడ్,యాడారం నారాగౌడ్,షేర్ పల్లి హుస్సేన్ గంగాధర్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## వాయిద్యా బ్యాండ్ కళాకారుల నూతన మండల కమిటీ ఎన్నిక..



**నిజాంపేట,జూన్11(సూర్యరేఖ)**తెలంగాణ వాయిద్యా బ్యాండ్ కళాకారుల నూతన మండల కమిటీని బుధవారం స్థానిక రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద రాష్ట్ర అధ్యక్షులు నాగేందర్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా సుంచు ఎల్లం,ఉపాధ్యక్షులుగా బెల్ల సిద్ధరాములు,కార్యదర్శి లద్దస్వామి,ఉప కార్యదర్శిగా శివకుమార్ కోశాధికారిగా సురేష్,సెక్రెటరీ దొమ్మటరాజు,సలహాదారులుగా రాజయ్య,దయాకర్ కోతి రాములు,ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు నాగేందర్ మాట్లాడుతూ...డీజేలు సన్నాయిలతో వాయిద్య బ్యాండ్ కళా కారుల జీవన ఉపాధి కోల్పోతున్నామన్నారు.రాష్ట్ర ప్రభుత్వం వాయిద్య బ్యాండ్ కళాకారులకు రుణ సౌకర్యం కల్పించాలని,నిరుపేద వాయిద్య బ్యాండ్ కళాకారులకు ఇళ్ళ స్థలాలు కేటాయించాలన్నారు.60 ఏళ్ల పైబడ్డ బ్యాండ్ కళాకారులకు రూ 5వేల పింఛన్ అందించేలా కృషి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.అనంతరం సీనియర్ వాయిద్య కళాకారుడు గరుగుల రాజయ్య,ను శాలువాతో సన్మానించి మెమోటోస్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల వాయిద్య బ్యాండ్ కళాకారుల బృందం సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# మందముల పరమేశ్వర్ రెడ్డి సహకారంతో ఉప్పల్ నియోజకవర్గ మైనారిటీలకు మంచి రోజులు




**నెమలి అనిల్ కుమార్**

**మల్లాపూర్ డివిజన్ మైనారిటీ లబ్ధిదారులకు**

**ఉచిత కుట్టు మెషిన్ల పంపిణి**

**ఉప్పల్,జూన్11(సూర్యరేఖ)** గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ఉప్పల్ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి సహకారంతో ఇందిరమ్మ మహిళా శక్తి పథకం ద్వారా మల్లాపూర్ డివిజన్ మైనారిటీ లబ్ధిదారులకు ఉచిత కుట్టు మెషిన్లను పంపిణి చేయడం జరిగింది.ఈ సందర్భంగా మహిళా మైనారిటీ సోదరీమణులు తమకు అండగా నిల్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల హర్షం వ్యక్తం చేసి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప్పల్ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.అనంతరం నెమలి అనిల్ కుమార్ మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను దశలవారీగా అమలుపరుస్తుందని ఆయన పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో చేపట్టిన పథకాలు ప్రజలకు చేరువవుతున్నాయని పేర్కొన్నారు.

## జెట్ట జ్ఞానేశ్వర్ మృతి పార్టీకి తీరని లోటు..

**ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి**




**ఉప్పల్,జూన్11 (సూర్యరేఖ)** ఉప్పల్ కి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జెట్టా జ్ఞానేశ్వర్ మృతి పార్టీకి తీరని లోటు అని ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి,ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు.ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు ఆయన చేసిన సేవలు మరువలేనిదన్నారు.వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.వారి కుటుంబానికి దేవుడు మనోధైర్యం కల్పించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.వారి కుటుంబానికి పార్టీ అండగా నిలుస్తుందని తెలిపారు.

# నార్లపూర్ లో భూభారతి రెవెన్యూ సదస్సు కార్యక్రమం





**నిజాంపేట,జూన్11(సూర్యరేఖ)** మండల పరిధిలోని నార్లపూర్ గ్రామంలో బుదవారం భూభారతి రెవెన్యూ సదస్సు కార్యక్రమాన్ని స్థానిక తహసిల్దార్ శ్రీనివాస్ ప్రారంభించారు భూసమస్యలు ఉన్న రైతులు తమ ఆర్జీలను రెవెన్యూ సిబ్బందికి అందజేశారు,ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ అమర సేనారెడ్డి మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నటువంటి భూభారతి రెవెన్యూ చట్టాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. భూసమస్యలతో సతమతమవుతున్న రైతుల సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, భూభారతి రెవెన్యూ చట్టాన్ని తీసుకురావడం జరిగిందని,ఇట్టి సువర్ణ అవకాశాన్ని మండల రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాహసిల్దార్ రమ్యశ్రీ,ఆర్ఐ ప్రీతీ,ఇమాద్,సీనియర్ అసిస్టెంట్ రమేష్,జూనియర్ అసిస్టెంట్ రమేష్ రాములు,ఆపరేటర్లు రాజు కరుణాకర్ కళ్యాణ్ నర్సింలు,మాజీ ఉపసర్పంచ్ సంజీవులు కాంగ్రెస్ నాయకులు నాగరాజు,నీలం బాబు జగన్,సూరా రాములు, పరశురాములు ఆశావర్కర్ పద్మ తదితరులు పాల్గొన్నారు.

# జేపీసీ పిలుపుమేరకు జిపి ట్రాక్టర్ తాళాలను అధికారికి అందిస్తున్న కార్యదర్శులు

**16నెలల నుండి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి ఎటువంటి నిధులు రాకపోయే..**

**ప్రభుత్వం నుండి నిధులు విడుదల అయ్యేంతవరకు పనులను కొనసాగించలేం..**



**నిజాంపేట,జూన్11(సూర్యరేఖ)** సర్పంచ్‌ల పదవికాలం ముగిసినా గత 16 నెలల నుండి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి ఎటువంటీ నిధులు రాకపోవడంతో ఆర్థిక సంబంధిత పనులు అయిన చెత్త సేకరణ,ట్యాంకర్ నిర్వహణ పిడబ్ల్యూఎస్ మోటర్ల మరమ్మతులు కొనుగోలు పైప్‌లైన్ లీకేజీలను అరికట్టడం బ్లీచింగ్ పౌడర్ ఇతర పారిశుధ్య సామగ్రి కొనుగోలు,వీధి దీపాల నిర్వహణ,కార్యాలయ నిర్వహణ ఖర్చులు ఉద్దేర మాయొక్క జీతం నుండి అప్పుల ద్వారా నిర్వహించడం జరిగిందని కార్యదర్శులు అన్నారు. రోజురోజుకూ ఆర్థిక భారం పెరుగుతు పోవడం ప్రభుత్వం నుండి ఎటువంటీ నిధులు విడుదల కాకపోవడం వల్ల ఆర్థిక సంబంధిత పనుల నిర్వాహణ నిలిపివేయడం జరుగుతుంది. దీనిలో భాగంగా పంచాయతీ కార్యదర్శుల రాష్ట్ర జేపీసీ పిలుపు మేరకు పంచాయతీ ట్రాక్టర్ తాళం చెవులని నిజాంపేట మండల పంచాయతీ అధికారి ప్రవీణ్, అప్పగించడం జరిగిందన్నారు. రేపటినుండి నుండి చెత్త సేకరణ చేయబడదని అలాగే ప్రభుత్వం నుండి నిధులు విడుదల అయ్యేంతవరకు ఎట్టి ఆర్థిక సంబంధిత పనులు కూడా నిర్వహించలేమని ఫేషియల్ రికగ్నిజేషన్ డిఎస్ఆర్ ఆప్,ఇతర డిపార్ట్మెంట్ పనుల ఒత్తిడి ఎక్కువైన పట్టించుకొని కారణంగా అవసరమైతే సామూహిక సెలవులు పెట్టడానికి సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల గ్రామ పంచాయతీ కార్యదర్శులు నర్సింలు,ప్రశాంత్ గౌడ్, చంద్రహాస్,యాదవ లక్ష్మీ భాగ్యలక్ష్మి మమత,ప్రేమ, కవిత నాగలక్ష్మి రాము,శ్యామల,తదితరులు పాల్గొన్నారు.

# జీవితంపై విరక్తి చెంది వ్యక్తి ఉరివేసుకుని ఆత్మహత్య






**నిజాంపేట,జూన్11(సూర్యరేఖ)** జీవితంపై విరక్తి చెంది వ్యక్తి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన నిజాంపేట మండల కేంద్రంలో చోటుచేసుకుంది. ఈ మేరకు స్థానిక ఎస్ఐ రాజేష్ తెలిపిన వివరాల ప్రకారం..గ్రామానికి చెందిన కానుగంటి శ్రీనివాస్ (48)మిషన్ భగీరథ హెల్పర్ గా పనిచేసేవాడు.అతనికి గత కొన్ని సంవత్సరాల నుండి ఫిడ్స్ వ్యాధి అనారోగ్య కారణాలతో బాధపడుతూ మద్యానికి బానిసైనాడు.జీవితంపై విరక్తితో మనస్థాపానికి గురై బుధవారం ఉదయం ఇంట్లో ఎవరూ లేని సమయంలో దూలానికి స్కార్ఫుతో ఉరి వేసుకుని చనిపోయాడు.మృతుడి భార్య కానుగంటి లలిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ రాజేష్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించినారు.

# పెంచిన బస్ చార్జీలను తగ్గించాలి

**పెంచిన బస్ చార్జీలు,బస్సుపాస్ చార్జీలు తగ్గించకుంటే బస్సు భవన్ ముట్టడిస్తాం..**

**విద్యార్థులకు ఉచిత బస్సుపాస్ సౌకర్యాన్ని కల్పించాలి..**

**ఎంసిపిఐయు,ఏఐఎఫ్డిఎస్,**



**బెల్లంపల్లి,జూన్11(సూర్యరేఖ)**ఎంసిపిఐయు పార్టీ ఆధ్వర్యంలో పెంచిన బస్ చార్జీలను,బస్ పాసులను,తగ్గించాలని ఆర్డీవో కార్యాలయంలో స్టాటికల్ఆఫీసర్ గురువయ్య, సీనియర్ అసిస్టెంట్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.అనంతరం ఏంసిపిఐయు పార్టీ,ఏఐఎఫ్ డి ఎస్ నాయకులు సబ్బని రాజేంద్రప్రసాద్ పసులేటి వెంకటేష్ మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రంలో కల్లబొల్లి మాటలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల్ని మోసం చేయడమే ఎజెండాగా పెట్టుకుందని ఆరోపించారు.మూలిగే నక్కపై తాటిపండు పడ్డట్టు చందంగా ఆర్థిక భారంతో సతమతమవుతున్న సామాన్య ప్రజలు విద్యార్థులపై చార్జీల భారాన్ని మోపుతూ తీవ్ర ఇబ్బందులకు మనోవేదనకు గురి చేస్తున్నదని మండిపడ్డారు.అరకొర జీతాలతో ఇతర ప్రాంతాలకు వెళ్తూ వస్తు కుటుంబం పోషించుకుంటున్న సామాన్య ప్రజలపై ఈ బస్ చార్జీల భారాన్ని మోపడం అనేది చాలా సిగ్గుచేటు అన్నారు.బస్సులలో రద్దీని తగ్గించే విధంగా ప్రయాణికుల సౌకర్యార్థం బస్సులను పెంచే ఆలోచన ప్రభుత్వం చేయాలి,కానీ బస్ చార్జీల పెంపు పేరుతో బస్సులలో రద్దీని తగ్గించడం అనేది ప్రభుత్వ అనాలోచిత విధానానికి నిదర్శనం అన్నారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పల్లె పట్టణ మారుమూల ప్రాంతాల నుండి వేలాది మంది విద్యార్థులు బస్సులలో ప్రయాణిస్తూ విద్యను అభ్యసిస్తున్నారని విద్యాలయాలు ప్రారంభం కానున్న తరుణంలో విద్యార్థుల బస్ పాస్ చార్జీలను పెంచడం వల్ల చాలామంది విద్యార్థులు విద్యకు దూరం అయ్యే అవకాశం ఉందని అన్నారు.ఈ కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల పట్ల చూపిస్తున్న సవితి తల్లి ప్రేమకు నిదర్శనమని,నిజంగా ఈ ప్రభుత్వానికి విద్యార్థుల పట్ల చిత్తశుద్ధి ఉంటే ఉచిత బస్సు పాస్ సౌకర్యాన్ని కల్పించి వారి ఉన్నత విద్యకు సహకరించాలని కోరారు.వెంటనే పెంచిన బస్ చార్జీలను, తగ్గించకపోతే ఎంసిపిఐయు పార్టీ,ఏఐ ఎఫ్డిఎస్ పార్టీల ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బస్సు భవన్ ను ముట్టడిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి పట్టణ కార్యదర్శి ఆరేపల్లి రమేష్,సబ్బని రాజశేఖర్,తోగరి రాహుల్,తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కు మద్దత్తుగా బీఆర్కే భవన్‌కు దండులా తరలిన నేతలు..

**కాంగ్రెస్ ప్రభుత్వం కొండను త్రవ్వి ఎలుకను కూడా పట్టలేదు..**




**నాంపల్లి,హైద్రాబాద్,జూన్11(సూర్యరేఖ)**బీఆర్కే భవన్‌లో కాళేశ్వరం జస్టిస్ ఘోష్ కమిషన్ ముందు విచారణకు తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి,బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ హాజరైన సందర్భంగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కు మద్దత్తుగా దుబ్బాక ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డితో కార్వాన్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గున్నాల రంగారెడ్డి,శివరాత్రి రాములు తదితర స్థానిక నాయకులు కార్య కర్తలతో దండులా తరలివెళ్లారు.ఈ సందర్భముగా కార్వాన్ నియోజక వర్గం గుడిమల్కాపూర్ డివిజన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో గున్నాల రంగారెడ్డి మాట్లాడుతూ...తన ప్రాణాన్ని పణంగా పెట్టి రాష్ట్రాన్ని సాధించి న,ఉద్యమ నేత మన తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ను విచారణ పెరుతో బీఆర్కే భవన్‌లో కాళేశ్వరం న్యాయమూర్తి ఘోష్ కమిషన్ ముందుకు విచారణకు పిలువడం దారుణమన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం కొండను త్రవ్వి ఎలుకను కూడా పట్టలేదన్నారు.

## బంగారు మైసమ్మ దేవాలయం వార్షికోత్సవంలో పాల్గొన్న కార్పొరేటర్ శ్రీవాణి వెంకట్రావు



**ఉప్పల్,జూన్ 11(సూర్యరేఖ)** రామంతపూర్ డివిజన్ లోని ఆర్టీసీకాలనీలో శ్రీబంగారు మైసమ్మ దేవాలయం 18వ వార్షికోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా రామంతపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ...బంగారు మైసమ్మ తల్లి ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు.అనంతరం కార్పొరేటర్ ని కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు,కాలనీవాసులు,అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ సొసైటీకి శాశ్వత కార్యదర్శిని నియమించాలి..

**మహమ్మద్ రాజమహమ్మద్.**



**నాంపల్లి,హైద్రాబాద్,జూన్11(సూర్యరేఖ)**తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ సొసైటీకి శాశ్వత కార్యదర్శిని నియమించాలని కోరుతూ తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ అవుట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ తరఫున అసోసియేషన్ అధ్యక్షుడు మహమ్మద్ రాజమహమ్మద్ నేతృత్వంలో ప్రతినిధి బృందం ప్రజాభవన్‌లో ముఖ్యమంత్రి ప్రజావాణి ఇంచార్జ్,ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.అనంతరం తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ సొసైటీకి శాశ్వత కార్యదర్శిని నియమించాల్సిందిగా వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా రాజమహమ్మద్ మాట్లాడుతూ...ప్రస్తుతం శాశ్వత కార్యదర్శి లేకపోవడంతో టీఎంఆర్ఈఐఎస్ పరిపాలనలో అనేక సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని తెలిపారు.ముఖ్యంగా గురుకులాల నిర్వహణలో అస్తవ్యస్త వ్యవస్థ నెలకొనడం,అడ్మిషన్ల ప్రక్రియలో జాప్యం,సిబ్బందికి జీతాల చెల్లింపులో ఆలస్యం,పాలనా వ్యవస్థ పట్ల స్పష్టత లేకపోవడం వల్ల మైనారిటీ విద్యార్థుల భవిష్యత్తుపై ప్రతికూల ప్రభావం పడుతున్నదని వివరించామని అన్నారు.ఈ విషయాన్ని ప్రభుత్వం అత్యవసరంగా పరిగణించి తగిన చర్యలు తీసుకోవాలని,తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ అవుట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ పక్షాన కోరడమైనదని తేలిపారు.

# అన్నకు మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వాదం తీసుకున్న తమ్ముడు





**బెల్లంపల్లి,జూన్11(సూర్యరేఖ)** కొత్తగా మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా బెల్లంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకట స్వామిని,మంత్రి వర్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి హైదరాబాద్ లోని తన అన్న స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి అన్న వదిన ఆశీర్వాదాలు తీసుకున్నారు. అనంతరం బెల్లంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ ముఖ్య నాయకులు గజమాలతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియ చేయడం జరిగింది. అనంతరం మంత్రి వెంకట స్వామి మాట్లాడుతూ. చెన్నూరు మంచిర్యాల బెల్లంపల్లి,అన్ని కలిపి అభివృద్ధి పథంలో నడపడమే తమ ఏజెండా అని,అధిక నిధుల తీసుకొచ్చి వెనుకబడిన ప్రాంతాలకు అభివృద్ధి చేసి ప్రజలందరికీ న్యాయం జరిగేలా చూస్తానని ఈ సందర్భంగా వారు తెలిపారు.

# అమ్మ మాట - అంగన్వాడీ బాట





**బెల్లంపల్లి,జూన్ 11(సూర్యరేఖ)**మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని హనుమాన్ బస్తీలోని 33వ వార్డులో అంగన్వాడి కేంద్రంలో స్త్రీశిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో అమ్మ మాట అంగన్వాడి బాట అనే కార్యక్రమం ఏర్పాటు చేశారు.అంగన్వాడి సెంటర్ల ప్రాధాన్యత పలువురు ప్రజలకు,లబ్ధిదారులకు తెలియజేశారు.మూడు సంవత్సరాలు దాటిన పిల్లలు అందరూ అంగన్వాడీలో చేర్పించాలని ప్రీస్కూల్ మెటీరియల్ ప్రదర్శన చేశారు. ప్లకార్డులతో బస్తీ వీధులలో ర్యాలీ నిర్వహించారు. అంగన్వాడి పిల్లలకు ఎగ్ బిర్యానీతో భోజనం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో సిడిపిఓ స్వరూప,సూపర్వైజర్ ప్రసన్న,అంగన్వాడి టీచర్లు పద్మావతి,రాజేశ్వరి,ఆయాలు భాగ్య,సునీత, మునెమ్మ,పిల్లల తల్లిదండ్రులు,తదితరులు పాల్గొన్నారు.

# ముందస్తు పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్




**ఉప్పల్,జూన్ 11(సూర్యరేఖ)** హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ కక్కిరేని చేతన హరీష్ డివిజన్లోని రవీంద్రనగర్ కాలనీలో వర్షాకాలం ముందస్తు పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించారు. రానున్న వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని కాలనీలో పేరుకుపోయిన చెత్త చెదారం,చెట్ల కొమ్మలు, కార్మికులతో కలిసి తీయించారు. వర్షాకాలంలో వర్షపు నీరు సాఫీగా వరద కాలువలోకి వెళ్లే విధంగా చెత్తాచెదారాన్ని తొలగిస్తున్నామని తెలిపారు.ప్రజలు చెత్తను జిహెచ్ఎంసి స్వచ్ఛ ఆటోలోనే వెయ్యాలని రోడ్డు పక్కన ఖాళీ ప్రదేశంలో వేయకూడదని సూచించారు.ఈ కార్యక్రమంలో అధికారులు శానిటేషన్ డి.ఈ.చందన,కాలనీ అధ్యక్షులు నరసింహారెడ్డి అన్నం రాఘవరెడ్డి,బిజెపి డివిజన్ ప్రధాన కార్యదర్శి చింతకింది ప్రవీణ్,స్రవంతి, తదితరులు పాల్గొన్నారు.

# మూడు సంవత్సరాల పిల్లలకు అంగన్వాడి కేంద్రాలకు పంపించాలి

## సిడిపిఓ స్వరూప,అంగన్వాడి టీచర్ స్వరూప భారతి




**బెల్లంపల్లి,జూన్11(సూర్యరేఖ)** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణం అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా బెల్లంపల్లి అశోక్ నగర్ లో లబ్ధిదారులతో సెల్ఫీ విత్ అంగన్వాడి నిర్వహించారు.అంగన్వాడి సెంటర్, ప్రధాన్యతను తెలియజేసి మూడు సంవత్సరాల పిల్లలందరూ అంగన్వాడి కేంద్రానికి హాజరయ్యేలా చూడవలసిందిగా స్కూల్ మెటీరియల్ డిస్ప్లే చేశారు.ప్లకార్డులతో ర్యాలీ నిర్వహించి పిల్లలందరికీ ఎగ్ బిర్యానీ పెట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి సిడిపిఓ స్వరూప,సూపర్వైజర్ ప్రసన్న,అంగన్వాడీ టీచర్లు స్వరూప భారతి ఆయలు సుజాత,రసూల్, గర్భిణీ స్త్రీలు బాలింతలు బోక్తులు పాల్గొన్నారు.

## కెసిఆర్ కు మద్దతుగా పిఆర్ కె భవన్ కు బీఆర్ఎస్ నేతలు



**ఉప్పల్,జూన్11(సూర్యరేఖ)** కాలేశ్వరం కమిషన్ విచారణకు బుధవారం హాజరైన కెసిఆర్ కు మద్దతుగా బీఆర్ కే భవన్ వద్దకు ఉప్పల్ నియోజకవర్గ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి పిలుపుమేరకు తెలంగాణ రాష్ట్ర యువజన విభాగం రాష్ట్ర నాయకులు రేగళ్ల సతీష్ రెడ్డి,ఉప్పల్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నంగునూరు మహేష్,మచ్చ కొండల గౌడ్ చేరుకున్నారు.కేసీఆర్ కు మద్దతునిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో ఉద్యమ నాయకులు సీనియర్ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు,అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి..

కాంగ్రెస్ పార్టీ అంటే క్రమశిక్షణకు మారుపేరు..
ఇంద్రకరణ్ రెడ్డి




**కామారెడ్డి,జూన్11(సూర్యరేఖ)** కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడ్డ వారికి తప్పకుండా పదవులు వస్తాయని టి.పీసీసి ప్రధాన కార్యదర్శి ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు.కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పదవి రావడం ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీతోనే పదవి దక్కిందని తెలిపారు.ఈ బాధ్యతలు అప్పగించిన ఎఐసిసి పెద్దలకు,పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఏఐసిసి ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఇంచార్జ్ మంత్రి జూపల్లి జహీరాబాద్ ఎంపీ సురేష్ షట్కర్,షబ్బీర్ అలీలకు ధన్యవాదాలు తెలిపారు. నాపై నమ్మకంతో ఈ పదవి కట్టబెట్టినందుకు రాబోయే రోజుల్లో షబ్బీర్ ఆలీ సూచన మేరకు పార్టీ బలోపేతం కోసం పని చేస్తానని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ తీసుకు వచ్చిన పథకాలను ప్రజల్లో తీసుకెళ్లి,స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకుల గెలుపు కోసం కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ చంద్రకాంత్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుతారి రమేష్, నౌసిలాల్ నాయక్,అనంతరెడ్డి,యాదవరెడ్డి,తిరుమల గౌడ్. ఐరేనీ సందీప్, బల్యాల సుదర్శన్,గోనె శీను, చాట్ల రాజేశ్వర్,పుట్నాల శ్రీనివాస్ యాదవ్ పంపరి లక్ష్మణ్,కిరణ్,మధు,శ్రీకాంత్,తదితరులు పాల్గొన్నారు.

## 'భారత్ ను ప్రపంచంలో అగ్రగామిగా నిలబెట్టాం'

ఆర్మూర్ శాసన సభ్యులు రాకేష్ రెడ్డి



**కామారెడ్డి,జూన్11(సూర్యరేఖ)** దేశంలో 11 ఏళ్ల ఎన్డీఏ పాలనలో అభివృద్ధే అభిమతంగా ప్రధాని నరేంద్రమోదీ పనిచేస్తున్నారని ఆర్మూర్ శాసన సభ్యులు రాకేష్ రెడ్డి అన్నారు. బుధవారం బీజేపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. 11 ఏళ్ల పాలనలో మోదీ సాధించిన విజయాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలన్నారు.ముఖ్యంగా 370 ఆర్టికల్,ట్రిపుల్ తలాఖ్ రద్దు,వర్ఫ్ సరవణ చట్టం అయోధ్య రామమందిర నిర్మాణం వంటి అనేక సాహసోపేత నిర్ణయాలు తీసుకుని భారతదేశాన్ని ప్రపంచంలో అగ్రగామిగా నిలబెట్టేలా కృషి చేస్తున్నారన్నారు. పెహల్గాంలో ఉగ్రదాడి అనంతరం ఉగ్ర శిబిరాలు, పాక్పై నరేంద్రమోదీ చేపట్టిన చర్యలకు ప్రపంచ దేశాలు మెచ్చుకుంటుంటే మన దగ్గర మాత్రం కాంగ్రెస్ నాయకులు విమర్శలు చేయడం సిగ్గుచేటన్నారు. ప్రస్తుతం అన్ని వర్గాల ప్రజలు కేంద్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను అందుకుంటున్నాయని అన్నారు.దేశ ప్రజలే తన కుటుంబ సభ్యులుగా ప్రధానమంత్రి నరేంద్రమోడీ భావిస్తున్నారని అన్నారు. దేశంలోని అన్ని గ్రామాలకు 90% నిధులను మంజూరు చేసి రోడ్లను వేయడం జరిగిందన్నారు. నరేంద్రమోడీ కాంగ్రెస్ ప్రభుత్వంకి చరమగీతం పాడి, దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నాడని పేర్కొన్నారు.విదేశాల్లో ఉన్న 22 వేల మంది భారతీయులను మోడీ భారతదేశానికి తీసుకువచ్చారన్నారు.ప్రతి రంగానికి నిధులను మంజూరు చేస్తూ అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నాడని పేర్కొన్నారు.ఇలాంటి వ్యక్తి దేశానికి దొరకడం మన అదృష్టంగా భావించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కామారెడ్డి శాసనసభ్యులు కాటిపల్లి వెంకటరమణరెడ్డి,బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సంగప్ప,బీజేపీ జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాణాల లక్ష్మారెడ్డి,పైలా కృష్ణారెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శిలు నరేందర్ రెడ్డి, రవీందర్ రావు,నాయకులు నరేందర్, సురేష్,వేణు,సంతోష్, అనిత, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీధర్ బలమని హారిక ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కు మద్దత్తుగా బీఆర్కే భవన్‌కు తరలిన పార్టీ శ్రేణులు





## మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి, కంఠారెడ్డి తిరుపతిరెడ్డి,లు

**నిజాంపేట,జూన్11(సూర్యరేఖ)**బీఆర్కే భవన్‌లో కాళేశ్వరం జస్టిస్ ఘోష్ కమిషన్ ముందు విచారణకు తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ హాజరైన సందర్భంగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కు మద్దత్తుగా మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి,బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నియోజకవర్గ ఇన్చార్జి కంఠారెడ్డి తిరుపతిరెడ్డి,లు నిజాంపేట రామాయంపేట మండలాల నాయకులు కార్యకర్తలతో తరలివెళ్లారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తన ప్రాణాన్ని పణంగా పెట్టి రాష్ట్రాన్ని సాధించిన,ఉద్యమ నేత మన తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ను విచారణ పేరుతో బీఆర్కే భవన్‌లో కాళేశ్వరం న్యాయమూర్తి ఘోష్ కమిషన్ ముందుకు విచారణ కు పిలువడం దారుణమన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం కొండను త్రవ్వి ఎలుకను కూడా పట్టలేదన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆశీర్వాదాలు ఉన్నన్ని రోజులు మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఏమీ జరగదని. ముమ్మాటికి న్యాయమే గెలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట,రామాయంపేట మండల బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# తప్పు చేస్తే చట్టం ముందు ఎవ్వరూ అతీతులు కారు







## ప్రజా సొమ్ము ఖర్చు చేశారు కాబట్టి కమీషన్ ముందు హాజరు కావాల్సిందే.. ప్రొ.కోదండరాం

**హైదరాబాద్,జూన్ 11 (సూర్యరేఖ)** ప్రజా సొమ్ము ఖర్చు చేసిన సందర్భంలో కమిషన్ ముందు హాజరుకావడం అనివార్యమని,లక్షల కోట్లు ఖర్చుపెట్టి నిర్మించిన కాలేశ్వరం ప్రాజెక్టుపై విచారణ ఎదుర్కొనడాన్ని తప్పుగా భావించ కూడదని తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షుడు, శాసనమండలి సభ్యుడు ప్రొఫెసర్ కోదండరాం స్పష్టం చేశారు.కేవలం కేసీఆర్ విచారణకు హాజరైనందుకే కొందరు రాద్ధాంతం చేయడం సమంజసం కాదని ఆయన విమర్శించారు.బుధవారం నాంపల్లిలోని టి.జె. ఎస్ రాష్ట్ర కార్యాలయంలో జన సమితి గ్రేటర్ హైదరాబాద్ ప్లీనరీ సమావేశం జరిగింది.ఈ సభకు గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు ఎం.నరసయ్య అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథి గా కోదండరాం పాల్గొన్నారు.ఈ సందర్భంగా కోదండరాం మాట్లాడుతూ..."తప్పు చేస్తే ఎంతటి వారైనా చట్టం ముందు సమాధానం చెప్పాల్సిందే.కేసీఆర్ కట్టిన కాలేశ్వరం కూలిపోయి అప్పు మాత్రం మిగిలిందని అన్నారు. కమిషన్ ముందు హాజరై నిజాలు చెప్పడం కేసీఆర్ బాధ్యత" అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం ప్రజా సమస్యలను వింటోందని,గత ప్రభుత్వంలో అలాంటి అవకాశం కూడా రాలేదని వ్యాఖ్యానించారు. గ్రేటర్ హైదరాబాద్‌లోని సమస్యల పరిష్కారానికి నగర కమిటీ శ్రేణులు కృషి చేశారు. రానున్న రోజుల్లో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో జన సమితి మరింత క్రియాశీలకంగా పనిచేయాలని సూచించారు. ప్లీనరీ సమావేశానికి ముందుగా గోషామహల్ లో కోదండరాం పార్టీ జెండా ఆవిష్కరించారు. అనంతరం ర్యాలీగా నాంపల్లిలోని పార్టీ రాష్ట్ర కార్యాలయానికి చేరుకున్నారు. ఆచార్య జయశంకర్ కు పూలమాల వేసి నివాళు లర్పించి, అమరవీరులను స్మరిస్తూ కళాకారుల ఆటపాటలతో కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా ప్రొఫెసర్ హరగోపాల్ హాజరయ్యారు. ఈ సభలో పార్టీ ఉపాధ్యక్షుడు ప్రొఫెసర్ పి.ఎల్.విశ్వేశ్వర్ రావు, నగర ప్రధాన కార్యదర్శి బట్టల రామచందర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు బైరి రమేష్,పల్లె వినయ్,కార్మిక విభాగం అధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్,మహిళా జన సమితి అధ్యక్షురాలు లక్ష్మి,కార్యదర్శి పుష్పలతగౌడ్, రాష్ట్ర నాయకులు లక్ష్మారెడ్డి,ముజాయుద్దీన్,నగర నాయకులు అఫ్జల్ ఇస్మాయిల్,రవికాంత్, ఎం.లక్ష్మణ్,జైపాల్ రెడ్డి జహీర్ జహురుద్దీన్ మెరుగు శ్రీనివాస్ యాదవ్ కాకునూరి సుధాకర్,గోవింద్ సురేష్ రమేష్ మాణిక్యం శివలక్ష్మి,ఇంద్రాణి,రాజు, సుమంత్ రెడ్డి,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# పని కోసం వెళ్లిన తల్లి కూతురు అదృశ్యం

**కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్న ఉప్పల్ పోలీసులు**

**ఉప్పల్,జూన్ 11(సూర్యరేఖ)**పని కోసం వెళ్లిన ఓ గృహిణి కూతురుతో సహా అదృశ్యమైన సంఘటన ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది.ఎస్సై మాధవరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం. రామంతపూర్ వాసవినగర్ లో నివసించే షేక్ బాబు ఇండియన్ ఆయిల్ కంపెనీలో డెలివరీగా పనిచేస్తారు.కూలి పనులు చేసే భార్య మహమ్మద్ మున్ని (28) ఈనెల 7వ తేదీ ఉదయం తన రెండవ కూతురు అలిని(5) తీసుకొని ఉప్పల్ కు పని కోసమని వెళ్ళింది.మున్ని సాయంత్రం అయిన కూడా ఇంటికి తిరిగి రాకపోవడంతో తన భర్త వారి బందువులు,చుట్టూ పక్కల తెలిసిన బంధువులు,స్నేహితుల ఇంట్లో వెతికిన జాడ తెలియలేదు.ఆమె ఫోన్ నెంబర్ 9908825149 కు ఎన్ని సార్లు ఫోన్ చేసిన స్విచ్ ఆఫ్ వస్తుందని తెలిపారు.అయితే మున్ని గతంలో కూడా చెప్పకుండా ఇంటి నుండి వెళ్ళి పోయిందని,మరల కొన్ని రోజుల తరువాత ఇంటికి వచ్చిందని,ఈసారి





మాత్రం తిరిగి రాలేదని భర్త బుధవారం ఉప్పల్ పోలీస్ స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు చేశారు.ఈ మేరకు ఉప్పల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## పోయిన సెల్ ఫోన్లను అప్పగించిన బెల్లంపల్లి పోలీసులు..



**బెల్లంపల్లి,జూన్11(సూర్యరేఖ)** బెల్లంపల్లి పట్టణంలో వివిధ ప్రాంతాలకు చెందిన వ్యక్తులు తమ తమ సెల్ ఫోన్లను పోగొట్టుకొని వాటి వివరాలను సిఐఆర్ పోర్టల్ ద్వారా ఆన్ లైన్ లో ఫిర్యాదు చేశారు.వారి ఫిర్యాదు అందుకున్న వన్ టౌన్ సిఐ దేవయ్య,సిఈఐఆర్ ఆపరేటర్ ఇవి రామకృష్ణ,సిబ్బందిని అప్రమత్తం చేసి సెల్ ఫోన్లను గుర్తించి బాధితులకు బెల్లంపల్లి ఏసీపీ ద్వారా అప్పగించారు.ఈ సందర్భంగా ఏసిపి మాట్లాడుతూ...ఎవరైనా తమ సెల్ ఫోన్ పోగొట్టుకున్నా దొంగిలించబడి నా వెంటనే సిఈఐఆర్ పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేయాలని సూచించారు.ఆ వివరాలు సంబంధిత పోలీస్ స్టేషన్ లో నమోదు అవుతాయని తెలిపారు.సెల్ ఫోన్ వినియోగదారులు తాము సెల్ ఫోన్ కొనుగోలు చేసిన సమయంలో తప్పనిసరిగా సంబంధిత బిల్లులు ఐఎంఈఐ నెంబర్ లు భద్రపరచాలని తెలిపారు.నేటి సమాజంలో సైబర్ నేరాలు పెరిగిపోతున్నందున సెల్ ఫోన్ ల పట్ల జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని బెల్లంపల్లి ఏసిపి సూచించారు.తమ సెల్ ఫోన్ పోయిందని తెలియజేసిన వెంటనే స్పందించి తమ ఫోన్ ట్రాకింగ్ చేసి అప్పగించిన బెల్లంపల్లి ఏసిపి కి,1 టౌన్ సిఐ కి,సిబ్బందికి బాదితులు కృతజ్ఞతలు తెలిపారు.

## రైతు సంక్షేమమే,ప్రభుత్వ సంక్షేమంగా ముందుకు సాగుతున్న భూభారతి రెవెన్యూ సదస్సులు..



**శివంపేట,జూన్11 (సూర్యరేఖ)** జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ భూభారతి -2025 రెవెన్యూ సదస్సు కార్యక్రమంలో భాగంగా శివంపేట్ మండలం రత్నాపూర్ గ్రామం సంబంధిత ఆర్డీవో మహిపాల్ రెడ్డితో కలిసి కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన గ్రామస్థులతో మాట్లాడి భూ సంబంధిత సమస్యలను తెలుసుకున్నారు.భూ నమోదులు,రికార్డులు సర్దుబాటు,వాస్తవికంగా భూములపై ఉన్న హక్కుల విషయాల్లో ప్రజలకు అవగాహన కల్పించి,సంబంధిత రెవెన్యూ అధికారులకు తగిన సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో శివంపేట తహసీల్దార్ కమలాద్రి చారి,రెవెన్యూ సిబ్బంది,గ్రామస్థులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలకు పోషకాహారం అందించేందుకే అంగన్వాడీలో ఎగ్ బిర్యాని వంటకం అమలు....



**శివంపేట,జూన్11(సూర్య రేఖ):** ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా ముందుకు సాగుతున్న ప్రభుత్వం అంగన్వాడి పిల్లలకు సంపూర్ణ పోషకాహారాన్ని అందించడంలో భాగంగా ప్రతి బుధవారం అంగన్వాడీ కేంద్రాల్లో ఎగ్ బిర్యానీ వండి పెట్టే పథకం ప్రభుత్వం ప్రారంభించిందని మండల స్థానిక సూపర్ వైజర్ సంతోష తెలిపారు.అమ్మ మాట అంగన్వాడీ బాట కార్యక్రమంలో నూతనంగా వచ్చే అంగన్వాడీ పిల్లల కోసం ర్యాలీ నిర్వహించి అనంతరం గృహ సందర్శన చేసి ప్రతి పిల్లవాని అంగన్వాడీ కేంద్రానికి పంపించాలని తెలిపారు.ఈ సందర్భంగా అంగన్వాడీ పిల్లలకు యూనిఫామ్స్,పుస్తకాలు,ఆట వస్తువులను ప్రభుత్వం పంపిణీ చేస్తుందన్నారు. దీంతోపాటు పిల్లల్లో పోషకాహార లోపాన్ని నివారించి సంపూర్ణ ఆరోగ్యవంతులుగా చేసేందుకు ఎగ్ బిర్యానీ ప్రారంభించిందని ప్రతి బుధవారం పిల్లలకు అంగన్వాడీ కేంద్రాల్లో వండి పెట్టనున్నట్లు తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల్లో అంగన్వాడీ టీచర్లు పిల్లలకు పోషకాహారంతో పాటు సృజనాత్మ కతను వెలికి తీస్తూ ఆటపాటలతో విద్య నేర్పిస్తున్నారని,పిల్లల తల్లిదండ్రులు తమ పిల్లలను అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో శివంపేట్ అంగన్వాడీ టీచర్, పిల్లలు,తల్లులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# విచారణల పేరుతో కేసీఆర్‌ను ఇబ్బందులకు గురి చేస్తే ప్రజాగ్రహానికి ప్రభుత్వం గురి కావడం ఖాయం

**ప్రభుత్వం కేసీఆర్ ను ప్రజల నుంచి దూరం చేయాలని చూస్తుంది..**
**ఎన్ని ప్రయత్నాలు చేసినా కేసీఆర్ ఏమీ చేయలేరు..**
**పార్టీ మణికొండ మునిసిపాలిటీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ**



**మణికొండ,జూన్11(సూర్యరేఖ)** మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను కాళేశ్వరం విచారణ పేరుతో ఇబ్బందులకు గురి చేయడాన్ని తెలంగాణ సమాజం తీవ్రంగా వ్యతిరేకిస్తుందని భారత రాష్ట్ర సమితి పార్టీ మణికొండ మునిసిపాలిటీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం నియంతృత్వ ధోరణితో పాలన సాగిస్తే మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు.మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కాళేశ్వరం పీసీ ఘోష్ కమిషన్ విచారణకు హాజరు కావడానికి బీఆర్కే భవన్ కు రానున్న నేపథ్యంలో రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్ పి.కార్తీక్‌రెడ్డి ఆదేశాల మేరకు మణికొండ మున్సిపాలిటీ నుంచి పార్టీ నాయకులు,కార్యకర్తలతో కలిసి బీఆర్కే భవన్ వద్దకు తరలివెళ్లారు.అక్కడ కాళేశ్వరం ఔన్నత్యాన్ని ప్రజలకు వివరిస్తూ ప్లకార్డులను ప్రదర్శించారు. ఈ సందర్భంగా సీతారాం ధూళిపాళ మాట్లాడుతూ..సీఎంగా కేసీఆర్ చేసిన అభివృద్ధిని ప్రజలు నేటికీ విస్మరించడం లేదన్నారు.పార్టీ స్థాపించిన నాటి నుంచి నేటి వరకు కేవలం తెలంగాణ అభివృద్ధే, ప్రజానీకంపైనే కేసీఆర్ దృష్టి ఉందన్నారు.రాష్ట్రం ఏర్పడక ముందు రాష్ట్ర సాధకుడిగా,రాష్ట్రం ఏర్పడ్డాక రాష్ట్రాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్లే రథసారధిగా ఎంతగానో శ్రమించారన్నారు.అలాంటి కేసీఆర్‌ను ఇలాంటి విచారణల పేరుతో హింసించడం సిగ్గుచేటన్నారు. ఈ విషయం పట్ల ప్రజల నుంచి సైతం తీవ్ర వ్యతిరేకత వస్తుందని అన్నారు. ఇలాంటి కమిషన్లతో ప్రజానాయకుడు కేసీఆర్‌ను ప్రజల నుంచి దూరం చేయలేరని,ప్రజలు అన్ని గమనిస్తున్నారని తగిన మూల్యం చెల్లించాల్సి వస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారంలో అధికారుల నిర్లక్ష్యంపై మండిపడ్డ తోకల శ్రీనివాస్ రెడ్డి

**తీరు మార్చుకోకపోతే కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరిక..**
**సమస్యను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని**
**అధికారులను ఆదేశించిన నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి**





**రాజేంద్రనగర్,జూన్11(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని మైలార్ దేవ్ పల్లి డివిజన్‌లో సమస్యల పరిష్కారంలో అధికారులు అలసత్వం వహిస్తే సహించేది లేదని రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి మండిపడ్డారు.అధికారుల నిర్లక్ష్యానికి ప్రజలు ఇబ్బందులు పడాల్సి వస్తుందని,సమస్యల పరిష్కారానికి నిరంతరం అప్రమత్తంగా పని చేయాలని హితువుపలికారు.బుధవారం సర్కిల్ పరిధిలోని మైలార్ దేవ్ పల్లి డివిజన్ బుద్వేల్ స్టేషన్ వెనకాల నేతాజీనగర్ వెళ్లే రోడ్డు దారి పూర్తిగా డ్రైనేజీ నీరు రోడ్డుపై పొంగుతున్నట్లు స్థానికులు తోకల శ్రీనివాస్ రెడ్డికి ఫిర్యాదు చేశారు.ఈ మేరకు సమాచారం తెలుసుకొని వెంటనే రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ శ్రీనివాస్ రెడ్డి జిహెచ్ఎంసి,జలమండలి అధికారులతో కలిసి పర్యటించారు.ఈ సందర్భంగా స్థానికులను అడిగి సమస్యలను తెలుసుకున్నారు. అధికారులు సమస్య పరిష్కారంలో చూపిన నిర్లక్ష్యాన్ని తెలుసుకున్న తోకల శ్రీనివాస్ రెడ్డి అధికారుల నిర్లక్ష్య వైఖరిని ఎండగట్టారు. సమస్య కంటికి కనిపించినా పరిష్కరించకపోవడం ఏంటని నిలదీశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ. మురుగు నీటితో పాటు వర్షం పడడంతో రోడ్లపై పారుతూ ఉందని,ప్రజలు రాకపోతే రాకపోకలకు ఇబ్బంది కలుగుతూ ప్రజలు రోగాల భారీన పడితే ఎవరు బాధ్యత వ్యవహరిస్తారని ప్రశ్నించారు. అధికారులు తీరు మార్చుకొని సమస్యను పరిష్క రించాలని అన్నారు.ప్రజలు ఎలాంటి సమస్యలు ఎదుర్కొన్నా తన దృష్టికి తీసుకురావాలని, పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఇప్పటికైనా ఈ సమస్యపై చర్యలు తీసుకోవాలని, వెంటనే ప్రజలకు ఇబ్బంది తలెత్తకుండా ముందుగా డ్రైనేజ్ శుభ్రపరిచాలని, పనులు సాధ్యమైనంత త్వరగా ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ పాండు యాదవ్,సీనియర్ నాయకులు వార్డ్ మెంబర్ శ్రీకాంత్ రెడ్డి జగన్ పురుషోత్తంరెడ్డి మన్మోహన్ రెడ్డి,శంకర్ రెడ్డి, తలారిచిన్న బాలకృష్ణ రాంబాబు రాజు వెంకటరమణ సురేష్ పరమేష్ అనంతం అంజిరెడ్డి,శంకర్ రెడ్డి జీహెచ్ఎంసీ ఏఈ నరసింహమూర్తి,వర్క్ ఇన్‌స్పెక్టర్ రాహుల్, జలమండలి ప్రసాద్ వినయ్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ టీబీ రహిత సమాజం కోసం కృషి చేయాలి

**మంచిర్యాల జిల్లా డిప్యూటీ డీఎంహెచ్ ఓ డా.సుధాకర్ నాయక్**




**బెల్లంపల్లి,జూన్11(సూర్యరేఖ)** ప్రతి ఒక్కరూ టీబీ రహిత సమాజం కోసం కృషి చేయాలని మంచిర్యాల జిల్లా డిప్యూటీ డీఎంహెచ్ ఓ డా.సుధాకర్ నాయక్ అన్నారు.టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా బెల్లంపల్లిలో బుధవారం హెల్త్ క్యాంపు నిర్వహించారు.తేమతో కూడిన దగ్గు, జ్వరం,ఛాతిలో నొప్పి,తేమడలో రక్తం పడటం లాంటి లక్షణాలు ఉన్న 55 మందికి రక్త పరీక్షలు చేసినట్లు చెప్పారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ...ఈ వ్యాధి ప్రాణాంతకమైనది కాదని, సరైన మందుల వాడకంతో అదుపులో ఉంచినట్లయితే నివారించవచ్చని తెలపారు. ప్రజలను చైతన్యపరిచేందుకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.టీబీ లక్షణాలు ఉంటే ప్రభుత్వం ఉచితంగా మందులు, నగదు సాయం అందజేస్తుందన్నారు.జిల్లాను టీబీ వ్యాధి రహిత జిల్లాగా తీర్చిదిద్దుటకు అందరు సహకరించాలన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసరావు,డాక్టర్స్ శిరీష,రామకృష్ణ,సహన ఐతే,సౌజన్య,తదితరులు పాల్గొన్నారు.

## చెక్కు బౌన్స్ కేసులో వ్యక్తికి ఏడాది జైలు..

**ఇల్లందు,జూన్ 11(సూర్యరేఖ)** చెక్కుబౌన్స్ కేసులో నిందితుడికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కీర్తి చంద్రికరెడ్డి ఏడాది జైలు శిక్ష విధించింది.ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం..ఇల్లందు పట్టణానికి చెందిన కొమురవెల్లి సాహితీ రాణి భర్త సురేష్ ఇల్లందు నివాసి వద్ద అవసరం నిమిత్తం కొండూరి ఉదయభాస్కర్ నాలుగు లక్షల రూపాయలు అప్పు తీసుకున్నాడు.డబ్బులు తిరిగి ఇవ్వాలని కొమురవెల్లి సాహితీ రాణి డిమాండ్ చేయగా రూ. 4 లక్షలకు కొండూరి ఉదయభాస్కర్ యూనియన్ బ్యాంకుచెక్ నెంబర్ 716577 చెక్కు రాసిచ్చాడు.చెక్కును బ్యాంక్‌లో డిపాజిట్ చేయగా కొండూరి ఉదయభాస్కర్ ఖాతాలో డబ్బులు లేకపోవడంతో బౌన్స్ అయ్యాయి.దీంతో బాధితుడు కోర్టును ఆశ్రయించారు.కేసును విచారించిన మేజిస్ట్రేట్ కీర్తి చంద్రికరెడ్డి నిందితుడు కొండూరి ఉదయభాస్కర్ కు ఏడాది జైలు శిక్షతోపాటు బాధితుడికి నాలుగు లక్షలు చెల్లించాలని తీర్పు చెప్పారు.నిర్లక్ష్యానికి తక్షణమే పదివేల రూపాయలు ఫైన్ కూడా విధిస్తూ తన తీర్పును వెల్లడించారు.ఈ కేసులో ముద్దాయి తరుపున న్యాయవాదులుగా కే.నాగేశ్వరరావు,కె. ఉమామహేశ్వరరావు,లు వాదించారు.

## భూ సమస్యలను పరిష్కరించుకోవాలి..

**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండారి గంగాధర్**



**శివంపేట,జూన్11(సూర్య రేఖ)** శివంపేట మండలంలోని పిల్లుట్ల గ్రామంలో ప్రజలు భూ సమస్యలను పరిష్కరించుకోవాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండారి గంగాధర్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పిల్లుట్ల గ్రామానికి రానున్న అధికారులకు కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన భూభారతి సదస్సును సద్వినియోగించుకోవాలన్నారు. పిల్లుట్ల గ్రామంలో ఉన్నటువంటి గ్రామ పెద్దలు భూ సమస్యలు ఏవైనా ఉంటే దరఖాస్తులను రాసి ఇవ్వాలన్నారు.భూ సమస్యలను భూభారతి సదస్సుల ద్వారా సద్వినియోగం చేసుకోవాలని పార్టీ నాయకులు, కార్యకర్తలకు సూచించారు.

## రైతు సంక్షేమమే ప్రభుత్వ సంక్షేమంగా ముందుకు సాగుతున్న భూ భారతి రెవెన్యూ సదస్సులు....



**శివంపేట,జూన్11(సూర్య రేఖ)** శివంపేట్ మండలం రత్నాపూర్ గ్రామంలో జరుగుతున్న భూ భారతి-2025 రెవెన్యూ సదస్సు కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆర్డీవో మహిపాల్ రెడ్డితో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన గ్రామస్థులతో మాట్లాడి భూ సంబంధిత సమస్యలను తెలుసుకున్నారు.భూ నమోదులు,రికార్డులు సర్దుబాటు,వాస్తవికంగా భూములపై ఉన్న హక్కుల విషయాల్లో ప్రజలకు అవగాహన కల్పించి,సంబంధిత రెవెన్యూ అధికారులకు తగిన సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో శివంపేట తహసీల్దార్ కమలాద్రి చారి,రెవెన్యూ సిబ్బంది,గ్రామస్థులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నల్లంపల్లి గ్రామంలో రెవెన్యూ సద్దస్సు నిర్వహించిన మండల రెవెన్యూ ఆఫీసర్లు



**అందోల్,జూన్11(సూర్య రేఖ)**సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం నల్లంపల్లి గ్రామంలో రెవెన్యూ సదస్సును నిర్వహించారు.ఈ కార్యక్రమానికి భారీగా రైతులు హాజరై వారి భూముల సమస్యలను తెలియజేశారు. భూమికి సంబంధించిన ఏ సమస్య ఉన్నా పరిష్కరిస్తామని తహసీల్దార్ ఆశాజ్యోతి భరోసాను కల్పించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఆశాజ్యోతి,సిబ్బంది నల్లంపల్లి గ్రామ రైతులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కమిషన్ పేరుతో కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్న కాంగ్రెస్





**అక్రమ కేసులు,వేధింపులకు భయపడేదే లేదు..**
**రేవంత్ కక్ష సాధింపులో భాగమే కేసీఆర్‌కు నోటీసులు..**
**పాలన చేతకాక ప్రజల ఆలోచనను దారి మళ్లించేందుకు కేసీఆర్ విచారణ..**
**కేసీఆర్‌పై పేరుతో చేస్తున్న స్టంట్లను ప్రజలు గమనిస్తున్నారు..**
**ఎన్ని విష ప్రచారాలు చేసినా బీఆర్ఎస్ శ్రేణులు తిప్పి కొట్టాలి..**
**ఇప్పటికీ ప్రజలు కేసీఆర్ నాయకత్వాన్నే కోరుకుంటున్నారు..**
**మైలార్ దేవ్ పల్లి డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు ఎస్.వెంకటేష్**

**రాజేంద్రనగర్,జూన్11(సూర్యరేఖ)** మాజీ సీఎం కేసీఆర్ రాష్ట్రాభివృద్ధి,సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా పని చేశారని,ప్రజలు ఇప్పటికీ కేసీఆర్ నాయకత్వాన్నే కోరుకుంటున్నారని మాజీ కౌన్సిలర్,మైలార్ దేవ్ పల్లి డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు ఎస్.వెంకటేష్ అన్నారు.మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రం అభివృద్ధిలో ముందుకు సాగాలని గొప్ప ఉద్దేశంతో కాళేశ్వరం అనే ప్రాజెక్టును నిర్మించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారని గుర్తు చేశారు. బుధవారం కాళేశ్వరం కమిషన్ పీసీ గోష్ ఎదుట విచారణకు హాజరుకావడానికి బీఆర్కే భవన్‌కు వచ్చిన కేసీఆర్ కు స్వాగతం పలికేందుకు రాజేంద్రనగర్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పి.కార్తీక్ రెడ్డి ఆదేశాల మేరకు మైలార్ దేవ్ పల్లి డివిజన్ నుంచి పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులతో తరలి వెళ్లారు.ఈ సందర్భంగా ఎస్.వెంకటేష్ మాట్లాడుతూ. కమిషన్ పేరిట కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని ఎస్.వెంకటేష్ ఆరోపించారు. నీళ్లు,నిధులు నియామకాల నినాదంతో తెలంగాణ స్వరాష్ట్ర ఉద్యమాన్ని ప్రారంభించి..ఆ గమ్యాన్ని ముద్దాడి. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన యోధుడు కేసీఆర్ అని అన్నారు.అతి తక్కువ సమయంలో కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించి పేద రైతుల కోసం అందుబాటులోకి తెచ్చారని అన్నారు.కాళేశ్వరం క్రెడిట్ కేసీఆర్ కు రాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తుందని,అందుకే అనవసర విచారణ పేరుతో కేసీఆర్ ను ఇబ్బందులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. కాళేశ్వరం నిర్మించడంతో కేసీఆర్ దూరదృష్టిని నేషనల్ మీడియా సైతం కొనియాడిందని గుర్తు చేశారు. ఇవన్నీ ప్రజలు గమనిస్తున్నారని కేసీఆర్ మచ్చలేని మనిషిగా తిరిగి ప్రజల్లో తిరగడం ఖాయమని అన్నారు. కాంగ్రెస్ పాలకులకు పాలన చేతకాక ఇలాంటి విచారణల పేరుతో ప్రజలను మభ్యపెడుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పాలకులు ఎన్ని కుట్రలు పన్నిన తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.60 ఏళ్ల సమైక్య పాలనలో తెలంగాణ వ్యాప్తంగా వ్యవసాయానికి కనీసం ఒక్క పంటకు నీళ్లు ఇచ్చిన పాపాన పోలేదని,కేసీఆర్ రెండున్నర ఏళ్లలో తాగు సాగునీటి అవసరాల కోసం ప్రాజెక్టుల పునరుద్ధరణ,రీ డిజైన్‌లతో గోదావరి కృష్ణనది జలాలను ఒడిసిపట్టి తెలంగాణ మాగాణాలకు తరలించారని కొనియాడారు. తెలంగాణకు సాగు,తాగు నీరు విషయంలో తీరని అన్యాయం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం నీళ్లు ఇచ్చిన కేసీఆర్‌పై నిందలు మోపడం వారి దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం అని అన్నారు. కేంద్ర రాష్ట్రప్రభుత్వాల కుట్రలతోనే కేసీఆర్‌ని ఇబ్బంది పెట్టాలని తెలంగాణను మళ్లీ ఎడారిగా చేయాలని చూస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ కమిషన్ల కేసీఆర్‌ను తప్పుగా చిత్రీకరించే ప్రయత్నం చేసినా ప్రజల హృదయాల్లో ఆయన సాగు తాగునీటి అవసరాల కోసం చేసిన కృషి చిరస్థాయిగా నిలిచిపోతుందని ఎస్.వెంకటేష్ తెలిపారు.ఈ కార్యక్రమంలో కోలన్ సుభాష్ రెడ్డి,డి. రమేష్ ముదిరాజ్ సోమ శ్రీనివాస్ గుప్త,రఘు యాదవ్ రాము యాదవ్ మైసిరెడ్డి, ఎడ్లకాడి సూర్యం గుమ్మడి కుమార్ జి.రాజు జగదీష్ ప్రవీణ్ భగవాన్ దాస్ దుర్గేష్ భూదేవి సరితా మహేష్ అశోక్ సునీల్ భాస్కర్ కార్తీక్ కిషోర్,ఎడ్లకాడి చంద్రశేఖర్ బర్ల సుమన్,జనార్దన్ అరుణ్ సురేష్ మల్లేష్ రమేష్ రిషి రినార్డ్ మహమూద్ విజయ్,చిన్న తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ స్కూళ్లు,బడ్జెట్ స్కూళ్లను అణగదొక్కుతున్నారు

**మమ్ములీనికూడా బతక నివ్వండి..**
**ఉప్పల్ మండలంలోని చిన్న స్కూళ్ల ఆవేదన**



**ఉప్పల్,జూన్11(సూర్యరేఖ)**కార్పొరేట్ స్కూళ్లు బడ్జెట్ స్కూళ్లను అణగతొక్కుతున్నారని అధికారులను అడ్డం పెట్టుకుని అనేక అక్రమాలకు పాల్పుడుతున్నారని రాష్ట్ర ట్రెస్మా నేతలు నల్ల బాస్కర్ రెడ్డి,జిల్లా అధ్యక్షుడు నాగరాజు,రాష్ట్ర అధ్యక్షుడు శివరాత్రి యాదగిరిలు తీవ్రంగా విమర్శించారు.బుదవారం ఉప్పల్ బబుల్జ్ ప్రైమరీ స్కూల్ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. జివో ఎంఎస్ నంబర్-1నిబంధనలను తుంగలో తొక్కి అధికారులు కార్పొరేట్ స్కూళ్లకు ఊడిగం చేస్తున్నారని మడ్డిపడ్డారు.చిన్న స్కూళ్ల పక్కన కార్పొరేటర్ స్కూళ్లను ఏర్పాటు చేసే విధంగా అధికారులు కార్పోరేట్ వ్యవస్థ ప్రోత్సహిస్తున్నారని త్వద్వార చిన్న స్కూళ్లు తుడిచి పెట్టుకు పోయే ప్రమాదంలో ఉన్నాయన్నారు. కార్పొరేట్ స్కూళ్ల ఏర్పాటుకు ఏలాంటి వెరిఫికేషన్ లేకుండానే అనుమతులను జారీ చేయడం విడ్డూరంగా ఉందన్నారు.ఇట్టి విషయం పై ముందస్తుగానే ఎంఈవోకు డీఈవోకు పలు మార్లు పిర్యాదులు చేసినా పట్టించుకోలేదు. అందుకు ఉప్పల్ విజయపురి కాలని బబుల్జ్ స్కూల్ ఉదహారణ అన్నారు.ఒ పక్క ఫిర్యాదులు స్వీకరిస్తూనే మరో పక్క చకా చకా అనుమతులను జారీ చేయడం ఎంత వరకు సమంజసమన్నారు. మేము కార్పొరేట్ స్కూళ్ల ఏర్పాటుకు వ్యతిరేకం కాదని మమ్ములను కూడా బతకనివ్వాలని కోరుతున్నామన్నారు.చట్టంలో ఉన్న లోసుగుల ఆధారంగా అధికారులు నిబందనలకు తిలోదకాలు ఇచ్చి అనుమతులను జారీ చేయడం ఏమిటని ప్రశ్నించారు.చట్టం అందరికి ఒకే విధంగా వర్తించాలి కాని,ఉన్నోడికి ఒక విధంగా లేనోడికి మరొక విధంగా వ్యవహారించడం బాదాకలిగే అంశం అన్నారు.ప్రశ్నిస్తే అధికారులు కక్ష్య కట్టుకుని నిబందనల పేరిట వేధింపులకు గురి చేస్తుండటం ఇదెక్కడి న్యాయం అని తెలిపారు.బడ్జెట్ స్కూల్స్ యాజమానులు ఏం పాపం చేసాయి.విద్యా వ్యవస్థ ఎక్కడికి పోతుంది. దయ చేసి ప్రభుత్వ ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని చిన్న స్కూళ్లపై దయ చూపాలని వేడుకుంటున్నామని అన్నారు.ఇప్పటికైన అధికారులు మేల్కొని కార్పొరేట్ స్కూల్ అబ్బాయి యాక్షన్ తీసుకోని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.భవిష్యత్తులో ప్రభుత్వ నోటిఫికేషన్ ద్వారానే అనుమతుల ఇవ్వాలని,ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెట్లు బాణాల విజయేందర్,జహాంగీర్, చందన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం..

**గుర్రం శివశంకర్**






**నాంపల్లి,హైద్రాబాద్,జూన్11 (సూర్యరేఖ)** నిత్యం ప్రజల కోసమే పనిచేస్తున్నానని,వారి సమస్యలను పరిష్కరించడమే తన ధ్యేయమని జియాగూడ డివిజన్ బిజెపి ఓబీసీ మోర్చా మాజీ ప్రధాన కార్యదర్శి గుర్రం శివశంకర్ అన్నారు. జియాగూడ డివిజన్ పరిధిలోని గంగపుత్ర నవోదయనగర్ ప్రాంతంలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు గుర్తించి డ్రైనేజ్ మ్యాన్‌హోల్స్ పై మూతలు వేయించి పురస్కరించడం జరిగింది.ప్రజల నుంచి వచ్చిన ప్రతి ఫిర్యాదును పరిశీలించి సమస్య పరిష్కారాన్ని కృషి చేస్తానని తెలిపారు.పేదలకు భరోసా ఇస్తున్న ఏకైక పార్టీ బిజెపి అని,అర్హులైన ప్రతిఒక్కరూ కేంద్ర ప్రభుత్వం అందజేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## లక్ష్మీగూడ అంగన్వాడీ - 2 కేంద్రంలో స్వాగతం - సుస్వాగతం కార్యక్రమం..




**రాజేంద్రనగర్,జూన్ 11(సూర్యరేఖ)** అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారులను ఆకర్షిం చడానికి బుధవారం లక్ష్మీగూడ - 2 అంగన్వాడీ కేంద్రంలో స్వాగతం - సుస్వాగతం కార్యక్రమాన్ని నిర్వహించారు. అంగన్వాడీ టీచర్ బి.చంద్రకళ, ఆయా మహానంద ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.జూన్ ఒకటవ తేదీ నుంచి అంగన్వాడీ కేంద్రాలు ప్రారంభమైనప్పటికి చిన్నారులు.వారి తల్లిదండ్రులను ఆహ్యానించడానికి స్వాగతం - సుస్వాగతం అనే కార్యక్రమాన్ని చేపట్టాలని శేరిలింగంపల్లి ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆఫీసర్ కవిత,సూపర్వైజర్లు పద్మజ,శారధ,లు తెలియజేయడం జరిగిందన్నారు.అంగన్వాడీ కేంద్రాలు చిన్నారులను సన్మార్గంలో నడిపించేవని గుర్తు చేశారు.చిన్నారులకు గౌరవంగా స్వాగతం పలుకుతు,వారితో ఆట పాటలు ఆడించారు. చిన్నారులకు గుడ్డు బిరియాని వంట చేసి వడ్డించారు.ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ చంద్రకళ మాట్లాడుతూ...అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారులకు ప్రతి రోజు గ్రుడ్డు,పప్పు అన్నం పెట్టడం జరుగుతుందన్నారు. ఏడు నెలల నుంచి మూడు సంవత్సరాల లోపు చిన్నారులకు బాలామృతంతో పాటు నెలకు 16 గుడ్లు ఇస్తామన్నారు. బాలింతలకు గర్భిణీలకు రోజుకు ఒక గుడ్డు,200 గ్రాముల పాలు,అన్నం వండి పెట్టడం జరుగుతుందన్నారు.ఇంత చక్కటి అవకాశం కల్పిస్తున్న అంగన్వాడీ కేంద్రాల సేవలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో చిన్నారుల తల్లులు మమత,లత, మీనా,తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు పటేల్ సాధకు పటేల్ ఇంటి నుండి బసవన్నల పూజా కార్యక్రమం నిర్వహించిన గ్రామ ప్రజలు





**అందోల్,జూన్11(సూర్య రేఖ)** సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం నాగ్వర్ గ్రామంలో ఘనంగా ఏరువాక పౌర్ణమి పండుగను నిర్వహంచారు. గ్రామ ప్రజలు పుడమి తల్లిని పూజించే గొప్ప పండగ,పాడి పంటలకు శుభారంభం,ఏరువాక పౌర్ణమి శుభ సందర్భంగా ఆనవాయితీగా వస్తుంది. పోలీస్ పటేల్ సాధక్ పటేల్ కుటుంబ సభ్యుల ఇంటి వద్ద నుండి హనుమాన్ మందిర్ వద్దకు బాజా భజన్త్రీలతో డప్పుచప్పులతో ఊరేగింపుగా బయలుదేరి బసవన్నలను పూజించి హనుమందిర్ చుట్టు తింపుతూ ఊరికి గౌని దగ్గర కట్టిన తొర్ణం తెంపడం జరుగుతుంది.

## నేడు సాయంత్రం 6గంటలకు ఉద్యోగ నేత ఎం. శ్రీనివాస్ యాదవ్ కు సన్మానం



**రాజేంద్రనగర్,జూన్11(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1984, 85వ విద్యా సంవత్సరంలో 10వ తరగతి చదువుకున్న విద్యార్థుల ఆద్వర్యంలో ఈ నెల 12న సాయంత్రం 6 గంటలకు తమతో పాటు చదువుకున్న రాజేంద్రనగర్ తాలూకా ఉద్యోగ సంఘాల జేఏసీ చైర్మన్ ఎం.శ్రీనివాస్ యాదవ్ ను సన్మానించనున్నట్లు పూర్వ విద్యార్థులు వై.శ్రీధర్,అప్పారెడ్డి గూడెం భీమయ్య బి.ఆంజనేయులు సయ్యద్ హిదాయతుల్లా షఫీ,లు ఓ ప్రకటనలో తెలిపారు. శ్రీనివాస్ యాదవ్ ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులుగా కూడా ఎన్నికయ్యారన్నారు.భవానీకాలనీలోని శ్రీనివాస్ యాదవ్ నివాసంలో ఈ కార్యక్రమం ఉంటుందన్నారు.1984,85 బ్యాచ్ విద్యార్థులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# కమిషన్ పేరుతో కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్న కాంగ్రెస్





**అక్రమ కేసులు,వేధింపులకు భయపడేదే లేదు..**
**రేవంత్ కక్ష సాధింపులో భాగమే కేసీఆర్‌కు నోటీసులు..**
**పాలన చేతకాక ప్రజల ఆలోచనను దారి మళ్లించేందుకు కేసీఆర్ విచారణ..**
**కేసీఆర్‌పై పేరుతో చేస్తున్న స్టంట్లను ప్రజలు గమనిస్తున్నారు..**
**ఎన్ని విష ప్రచారాలు చేసినా బీఆర్ఎస్ శ్రేణులు తిప్పి కొట్టాలి..**
**ఇప్పటికీ ప్రజలు కేసీఆర్ నాయకత్వాన్నే కోరుకుంటున్నారు..**
**మైలార్ దేవ్ పల్లి డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు ఎస్.వెంకటేష్**

**రాజేంద్రనగర్,జూన్11(సూర్యరేఖ)**మాజీ సీఎం కేసీఆర్ రాష్ట్రాభివృద్ధి,సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా పని చేశారని,ప్రజలు ఇప్పటికీ కేసీఆర్ నాయకత్వాన్నే కోరుకుంటున్నారని మాజీ కౌన్సిలర్,మైలార్ దేవ్ పల్లి డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు ఎస్.వెంకటేష్ అన్నారు.మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రం అభివృద్ధిలో ముందుకు సాగాలని గొప్ప ఉద్దేశంతో కాళేశ్వరం అనే ప్రాజెక్టును నిర్మించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారని గుర్తు చేశారు. బుధవారం కాళేశ్వరం కమిషన్ పీసీ గోష్ ఎదుట విచారణకు హాజరుకావడానికి బీఆర్కే భవన్‌కు వచ్చిన కేసీఆర్ కు స్వాగతం పలికేందుకు రాజేంద్రనగర్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పి.కార్తీక్ రెడ్డి ఆదేశాల మేరకు మైలార్ దేవ్ పల్లి డివిజన్ నుంచి పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులతో తరలి వెళ్లారు.ఈ సందర్భంగా ఎస్.వెంకటేష్ మాట్లాడుతూ...కమిషన్ పేరిట కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని ఎస్.వెంకటేష్ ఆరోపించారు. నీళ్లు,నిధులు,నియామకాల నినాదంతో తెలంగాణ స్వరాష్ట్ర ఉద్యమాన్ని ప్రారంభించి..ఆ గమ్యాన్ని ముద్దాడి. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన యోధుడు కేసీఆర్ అని అన్నారు.అతి తక్కువ సమయంలో కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించి పేద రైతుల కోసం అందుబాటులోకి తెచ్చారని అన్నారు.కాళేశ్వరం క్రెడిట్ కేసీఆర్ కు రాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తుందని,అందుకే అనవసర విచారణ పేరుతో కేసీఆర్ ను ఇబ్బందులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. కాళేశ్వరం నిర్మించడంతో కేసీఆర్ దూరదృష్టిని నేషనల్ మీడియా సైతం కొనియాడిందని గుర్తు చేశారు. ఇవన్నీ ప్రజలు గమనిస్తున్నారని కేసీఆర్ మచ్చలేని మనిషిగా తిరిగి ప్రజల్లో తిరగడం ఖాయమని అన్నారు.కాంగ్రెస్ పాలకులకు పాలన చేతకాక ఇలాంటి విచారణల పేరుతో ప్రజలను మభ్యపెడుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పాలకులు ఎన్ని కుట్రలు పన్నిన తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. 60 ఏళ్ల సమైక్య పాలనలో తెలంగాణ వ్యాప్తంగా వ్యవసాయానికి కనీసం ఒక్క పంటకు నీళ్లు ఇచ్చిన పాపాన పోలేదని,కేసీఆర్ రెండున్నర ఏళ్లలో తాగు సాగునీటి అవసరాల కోసం ప్రాజెక్టుల పునరుద్ధరణ,రీ డిజైన్‌లతో గోదావరి,కృష్ణనది జలాలను ఒడిసిపట్టి తెలంగాణ మాగాణాలకు తరలించారని కొనియాడారు. తెలంగాణకు సాగు తాగు నీరు విషయంలో తీరని అన్యాయం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం నీళ్లు ఇచ్చిన కేసీఆర్‌పై నిందలు మోపడం వారి దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం అని అన్నారు. కేంద్ర రాష్ట్రప్రభుత్వాల కుట్రలతోనే కేసీఆర్‌ని ఇబ్బంది పెట్టాలని తెలంగాణను మళ్లీ ఎడారిగా చేయాలని చూస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ కమిషన్లు కేసీఆర్‌ను తప్పుగా చిత్రీకరించే ప్రయత్నం చేసినా ప్రజల హృదయాల్లో ఆయన సాగు తాగునీటి అవసరాల కోసం చేసిన కృషి చిరస్థాయిగా నిలిచిపోతుందని ఎస్.వెంకటేష్ తెలిపారు.ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ కార్పొరేటర్ అర్చన జయప్రకాష్ కోలన్ సుభాష్ రెడ్డి,డి.రమేష్ ముదిరాజ్ సోమ శ్రీనివాస్ గుప్త,రఘు యాదవ్ రాము యాదవ్ మైసిరెడ్డి ఎడ్లకాడిసూర్యం గుమ్మడి కుమార్, జి.రాజు, జగదీష్,భగవాన్ దాస్ దుర్గేష్ భూదేవిస రితా మహేష్ అశోక్ సునీల్ భాస్కర్ కార్తీక్ కిషోర్,ఎడ్ల కాడి చంద్రశేఖర్,బర్ల సుమన్ జనార్దన్ అరుణ్ సురేష్ మల్లేష్ రమేష్ రిషి రినార్డ్ మహమూద్,విజయ్,చిన్న తదితరులు పాల్గొన్నారు.

# టిపిసిసి ప్రధాన కార్యదర్శిగా సానెం శ్రీనివాస్ గౌడ్





**శ్రీనివాస్ గౌడ్ ను సన్మానించిన రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్**
**రాజేంద్రనగర్ నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం..**
**సానెం శ్రీనివాస్ గౌడ్**



**రాజేంద్రనగర్,జూన్ 11(సూర్యరేఖ)**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, రాజేంద్రనగర్ నియోజకవర్గం కాటేదాన్ కు చెందిన సానెం శ్రీనివాస్ గౌడ్ కు పార్టీ అధిష్టానం టీపీసీసీ కార్యవర్గంలో స్థానం కల్పించింది.ఆయనను టీపీసీసీ ప్రధాన కార్యదర్శిగగా నియమించారు.ఈ సందర్భంగా సానెం శ్రీనివాస్ గౌడ్ సంతోషం వ్యక్తం చేశారు. పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్,సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర పార్టీ వ్యవహారాల ఇన్ చార్జ్ మీనాక్షి నటరాజన్,లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన సానెం శ్రీనివాస్ గౌడ్ మంగళవారం మీడియాతో మాట్లాడారు.గత 30 సంవత్సరాలుగా పార్టీకి కట్టుబడి ఉండి పనిచేస్తున్న తనను గుర్తించి పార్టీ ప్రధాన కార్యదర్శిగా అవకాశం కల్పించిందన్నారు. ఐ ఎన్ టియుసి అధ్యక్షుడిగా,జిల్లా ప్రధాన కార్యదర్శిగా, నియోజకవర్గ బి బ్లాక్ అద్యక్షుడిగా, ఓబిసి రాష్ట్ర కార్యదర్శిగా గతంలో పనిచేసిన అనుభవం ఉందన్నారుప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో పార్టీని అధికారంలోకి తీసుకువచ్చేందుకు పదేళ్లపాటు పార్టీకి కష్టపడి పని చేశామని గుర్తు చేశారు.రాజేంద్రనగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. రాష్ట్ర ప్రభుత్వ 6 గ్యారంటీ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్తాను అన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ సహకారంతో నియోజకవర్గన్ని మరింత అభివృద్ధి చేస్తామన్నారు. తన నియామకానికి సహకరించిన పార్టీ ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు చెప్పారు.తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహిస్తానన్నారు.

**-శ్రీనివాస్ గౌడ్ ను సన్మానించిన జ్ఞానేశ్వర్ ముదిరాజ్..**

టీపీసీసీ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన సానెం శ్రీనివాస్ గౌడ్ ను రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్,స్థానిక నాయకులు గడ్డం శేఖర్ యాదవ్,జల్ పల్లి నరేందర్,లతో కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో మైలార్ దేవులపల్లి డివిజన్ కాంగ్రెస్ నాయకులు అర్జున్ గౌడ్, నాయకులు కార్యకర్తలు మైనార్టీ నాయకులు, అభిమానులు తదితరులు ఉన్నారు.

## శ్రీ గురుపీఠం శ్రీ దత్తాత్రేయ మహా స్వామి పంచాయతనం,శ్రీ షిరిడీ సాయినాథ దేవాలయంలో విశేష పూజలు....





**శివంపేట,జూన్11(సూర్యరేఖ)** శివంపేట మండలం లోని గూడూరులో గల గురుపీఠం వ్యవస్థాపకులు హైకోర్టు సీనియర్ న్యాయవాది జిన్నారం పెద్ద గౌని శివకుమార్ గౌడ్ చేతుల మీదుగా ప్రారంభమైన దత్తాత్రేయ స్వామి సాయిబాబా ఆలయాలలో,శ్రీ గురు దేవుల అనుగ్రహ ఆశీస్సులతో పౌర్ణిమ పర్వదిన సందర్భంగా బుధవారం కాకడ హారతి,అభిషేక అర్చన,7.30 గంటలకు శ్రీ దత్తాత్రేయ మహా స్వామి మహాపూజా అభిషేక అర్చన,10 గంటలకు మహా మంత్రహవనము నిర్వహించారు. అందరూ తప్పకుండా విచ్చేసి ఆ దత్తాత్రేయ మహా హాస్వామి,శ్రీ షిరిడి సాయినాథ కృపకు పాత్రులు కాగవరని శ్రీ గురుపీఠం చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు కోరారు.తదనంతరం దివంగత జిన్నారం పెద్ద గౌని అంజమ్మ లింగాగౌడు స్మారకార్థం అన్న ప్రసాద వితరణ జరిగింది.ఈ కార్యక్రమం లో గురుపీఠం కమిటీ సభ్యులు,భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బస్ పాస్ చార్జీల పెంపును వెంటనే ఉపసంహరించుకోవాలి..

**విద్యార్థులకు ఉచిత బస్ పాసులివ్వాలి..**
**విద్యార్థుల స్కాలర్ షిప్ ను పెంచాలి..**
**రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి పార్టీ సీనియర్ నాయకులు శీలం తిరుపతిరెడ్డి**



**రాజేంద్రనగర్,జూన్ 11(సూర్యరేఖ)** విద్యార్థుల బస్ పాస్ చార్జీలను పెంచుతూ ఆర్టీసీ యాజమాన్యం తీసుకున్న నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి పార్టీ సీనియర్ నాయకులు శీలం తిరుపతిరెడ్డి డిమాండ్ చేశారు.బుధవారం మైలార్ దేవ్ పల్లి డివిజన్ గగన్ పహాడ్ లోని ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శీలం తిరుపతిరెడ్డి మాట్లాడారు.తెలంగాణలోని 10 లక్షలకుపైగా పేద,మధ్యతరగతి,గ్రామీణ ప్రాంత విద్యార్థులు చదువుకోవడానికి ఆర్టీసీ బస్సుల ద్వారా పట్టణాలకు వెళ్తుంటారని..ఈ చార్జీల(20 శాతంపైగా) పెంపు ద్వారా వారిపై పెనుభారం పడుతుందని ఆందోళన వ్యక్తంచేశారు.ఆర్టీసీ యాజమాన్యం నెలకు రూ.400 ఉన్న బస్ పాస్ చార్జీని రూ.600కు,3నెలల ప్యాకేజీని రూ.1200 నుంచి రూ.1800కు పెంచుతూ పేద, మధ్యతరగతి విద్యార్థులపై ఆర్థిక భారం మోపిందని ఆగ్రహం వ్యక్తంచేశారు.స్కాలర్షిప్,ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేస్తూ..ఇప్పుడు బస్ పాస్ చార్జీల పెంపు సరికాదని పేర్కొన్నారు.విద్యార్థుల స్కాలర్ షిప్ ను పెంచాలని డిమాండ్ చేశారు.విద్యార్థులందరికీ ఉచిత బస్ పాస్ ఇవ్వాలని,పెంచిన బస్ పాస్ చార్జీల నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలన్నారు.

## తోట లక్ష్మి కాంతారావు పరామర్శించిన కైలా శ్రీనివాసరావు



**కామారెడ్డి,జూన్11 (సూర్యరేఖ)**కామారెడ్డి జిల్లా జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావుని కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కైలా శ్రీనివాసరావు గుప్తా బుధవారం పరమర్శించారు.ఎమ్మెల్యే తోట లక్ష్మికాంతారావు ఇటీవల అనారోగ్యానికి గురై హాస్పిటల్‌లో చికిత్స చేయించుకున్నారు.జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావుని వారి నివాసనికి వెళ్లి కైలా శ్రీనివాసరావు పరామర్శించారు.ఎమ్మెల్యే ఆరోగ్యం క్షేమ సమాచారాలు అడిగి తెలుసుకున్నారు.త్వరగా కోలుకోవాలని భగవంతుని కోరుకున్నట్లు కైలా శ్రీనివాసరావు తెలిపారు.కైలా శ్రీనివాస్ రావు వెంట శ్రీకాంత్,ముద్ల రాజు,తదితరులు ఉన్నారు.

# ప్రభాస్ ఫౌజీ షూట్‌లో జాయిన్ అయిన పాపులర్ డైరెక్టర్ కమ్ యాక్టర్

గ్లోబల్ స్టార్ యాక్టర్ ప్రభాస్ అభిమానుల కోసం బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టాడనే సంగతి తెలిసిందే. వీటిలో ఒకటి హను రాఘవపూడి డైరెక్ట్ చేస్తున్న 'ఫౌజీ%– ఒకటి. ఇమాన్వీ హీరోయిన్‌గా నటిస్తోంది. ప్రస్తుతం హైదరాబాద్‌లో షూటింగ్ కొనసాగుతోంది. కాగా ఈ మూవీ నుంచి అదిరిపోయే క్రేజీ వార్త ఒకటి నెట్టింట రౌండప్ చేస్తోంది. ఇందులో టాలెంటెడ్ యాక్టర్ కమ్ డైరెక్టర్ రాహుల్ రవీంద్రన్ కీలక పాత్రలో నటిస్తుండగా.. రాహుల్ రవీంద్రన్ ఫౌజీ షూటింగ్ సెట్స్‌లో జాయిన్ అయ్యాడు. అయితే ఫౌజీలో రాహుల్ రవీంద్రన్ ఎలాంటి పాత్రలో నటించబోతున్నాడన్నది మాత్రం సస్పెన్స్‌గా మారింది. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో ప్రభాస్ సైనికుడిగా కనిపించ నున్నట్టు ఫిలింనగర్ సర్కిల్ టాక్. ఫౌజీ స్వాతంత్ర్యానికి పూర్వం జరిగే కథతో ఉండనుందని.. ఇందులో ప్రభాస్ బ్రిటీష్‌వారి సైనికుడిగా కనిపించనున్నాడని వార్తలు చక్కర్లు కొడుతుండగా.. మేకర్స్ నుంచి క్లారిటీ రావాల్సి ఉంది. ఈ చిత్రానికి విశాల్ చంద్రశేఖర్ సంగీతం అందిస్తున్నారు. అనుపమ్ ఖేర్, మిథున్ చక్రవర్తి, జయప్రద కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ప్రభాస్ మరోవైపు మారుతి డైరెక్షన్‌లో రాజాసాబ్ చేస్తున్నాడని తెలిసిందే.





# మాట పోయి మనిషి బతికినా.. పోయినట్టే లెక్క'

టాలీవుడ్ హీరో నితిన్ హీరోగా నటిస్తోన్న తాజా చిత్రం తమ్ముడు. ఈ సినిమాకు శ్రీరామ్ వేణు దర్శకత్వం వహించారు. ఈ సినిమాలో సప్తమి గౌడ, వర్ష బొల్లమ్మ హీరోయిన్లుగా నటించారు. ఈ మూవీ ద్వారా లయ టాలీవుడ్‌లో రీ ఎంట్రీ ఇస్తోంది. ఈ మూవీని శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌లో దిల్‌రాజు, శిరీష్ నిర్మించారు. తాజాగా ఈ మూవీ ట్రైలర్‌ను మేకర్స్ విడుదల చేశారు. బ్యాంగర్ ఫ్రమ్ తమ్ముడు పేరుతో రిలీజ్ చేశారు. ఈ ట్రైలర్ చూస్తే అక్క కోసం తమ్ముడు చేసే పోరాటం నేపథ్యంలో ఈ సినిమాను తెరకెక్కించినట్లు తెలుస్తోంది. ట్రైలర్ చివర్లో వచ్చే 'మాట పోయి మనిషి బతికినా.. మనిషి పోయినట్టే లెక్క.. మాట బతికి మనిషి పోతే.. మనిషి బతికున్నట్లే లెక్క' అనే డైలాగ్ ఆడియన్స్‌లో అంచనాలు పెంచుతోంది. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం జూలై 4న థియేటర్లలో సందడి చేయనుంది. ఈ చిత్రంలో సౌరభ్ సచ్‌దేవా, హరి తేజ, శ్రీకాంత్ అయ్యంగార్, టెంపర్ వంశీ, చమ్మక్ చంద్ర కీలక పాత్రల్లో నటించారు.

# అక్కడ 'డా డా'.. ఇక్కడ 'పా పా'

తమిళ, మలయాళ, కన్నడ చిత్రాలకు తెలుగులో మంచి ఆదరణ ఉంది. అందుకే అక్కడ హిట్టయిన చిత్రాలన్నీ తెలుగులోనూ రిలీజ్ అవుతుంటాయి. అలా తెలుగులో రిలీజ్ కాబోతున్న తమిళ బ్లాక్ బస్టర్ చిత్రమే డాడా. కవిన్, అపర్ణా దాస్ జంటగా నటించిన ఈ చిత్రం తమిళ్‌లో రిలీజై బ్లాక్ బస్టర్ హిట్‌గా నిలిచింది. ఇప్పుడు ఇదే చిత్రం తెలుగులో పాపా పేరుతో రిలీజ్ కాబోతుంది. ఈ చిత్రానికి గణేష్ కె బాబు దర్శకత్వం వహించారు. "పా పా" చిత్రాన్ని జేకే ఎంటర్ టైన్ మెంట్స్ బ్యానర్ పై నిర్మాత నీరజ కోట తెలుగు ఆడియెన్స్ ముందుకు తీసుకొస్తున్నారు. ఈ నెల 13న ఈ సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. మంగళవారం ఈ చిత్రం ట్రైలర్ ను ప్రముఖ దర్శకులు ఎ. కోదండరామిరెడ్డి, బి. గోపాల్ చేతుల మీదుగా రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా దర్శకుడు ఎ. కోదండరామిరెడ్డి మాట్లాడుతూ – ఈ చిత్రంలో హీరో హీరోయిన్స్ తో పాటు వారి బాబు పాత్రకు చాలా ఇంపార్టెన్స్ ఉన్నట్లు తెలుస్తోంది. మంచి ఎమోషనల్ ఫ్యామిలీ మూవీగా ప్రేక్షకుల్ని ఈ సినిమా ఆకట్టుకోవాలి కోరుకుంటున్నాను' అన్నారు. దర్శకుడు బి.గోపాల్ మాట్లాడుతూ –బడ్జెట్ లో చేసిన తమిళ చిత్రాలు కూడా తెలుగులో మంచి వసూళ్లు చేసిన సందర్భాలు ఉన్నాయి. "డా డా " సినిమా తమిళంలో 42 కోట్ల రూపాయలు వసూలు చేసింది. అలాగే తెలుగులో "పా పా" పేరుతో ఈ సినిమా రిలీజ్ అవుతోంది. సాంగ్స్ బాగున్నాయి, ట్రైలర్ ఆకట్టుకుంది. ఎమోషన్స్, ఫ్యామిలీ డ్రామా బాగున్నాయి. ఈ సినిమా మంచి విజయం సాధించి నిర్మాత నీరజ కోట గారికి పేరు, డబ్బు తీసుకురావాలని కోరుకుంటున్నా' అన్నారు.






Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,